
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
గురువారం 25 జూలై 2024




## శ్రీవారి సేవలో తెలంగాణ గవర్నర్



2

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 25 జూలై 2024 పేజీలు :8 వెల :రూ 6/-



# నిధులు తెచ్చుడో... చచ్చుడో....

# ఢిల్లీ దీక్షకు సై... సై

## రాష్ట్రంపై ఇంత కక్షా?

- -సవరించాలని డిమాండ్ చేస్తూ శాసనసభ తీర్మానం
- -భారాస, మజ్లిస్, సీపీఐల మద్దతు
- చర్చ సందర్భంగా రేవంత్, కేటీఆర్‌ల మధ్య వాగ్వాదం
- -భాజపా సభ్యుల వాకౌట్
- -నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించనున్నట్లు ప్రకటించిన సీఎం

## కేసీఆర్ వస్తే నేను సిద్ధం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని శాసనసభ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అన్ని రాష్ట్రాల సమీకృత, సమ్మిళిత అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ బాధ్యత అయినప్పటికీ, సమాఖ్య స్ఫూర్తిని విస్మరించిందంటూ నిరసించింది. కేంద్రం వెంటనే బడ్జెట్‌ను సవరించి.. తెలంగాణకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే అంశంపై బుధవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విస్తృతంగా చర్చించారు. ప్రధానిని, కేంద్ర మంత్రులను సీఎం, రాష్ట్ర మంత్రులు పలుమార్లు కలిసి.. వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం, చట్టప్రకారం రావాల్సిన నిధులతోపాటు అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరినప్పటికీ కేంద్రం పట్టించుకోకుండా వివక్ష చూపిందని సభ పేర్కొంది. కేంద్రం వైఖరిపై కాంగ్రెస్ సభ్యులు ధ్వజమెత్తగా... ప్రధాన ప్రతిపక్షమైన భారాస ఎమ్మెల్యేలూ ఎండగట్టారు. తీర్మానానికి మజ్లిస్, సీపీఐలు మద్దతు తెలిపాయి. భాజపా వాకౌట్ చేసింది. చర్చ సందర్భంగా వాడీవేడి వాదనలు జరిగాయి. అధికార, విపక్షాల సభ్యులు సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకున్నారు. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగే వివరాలు 2 పేజీలో



# భారాస వల్లే భారీ నష్టం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

సంక్షేమం, అభివృద్ధి రంగాలకే రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించనుందని తెలుస్తోంది. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ హామీల అమలుకు రూ.50 వేల కోట్లకు పైగా దక్కే అవకాశాలున్నాయి. బడ్జెట్ రూ.2.80 లక్షల కోట్ల నుంచి రూ.2.90 లక్షల కోట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. గురువారం ఉదయం 9 గంటలకు జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మొత్తం ఖరారు కానుంది. మంత్రివర్గం ఆమోదించిన అనంతరం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభలో పూర్తిస్థాయి పద్దును ప్రవేశపెడతారు. శాసనమండలిలో ఈ బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ పద్దు రూ.2.75 లక్షల కోట్లు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ప్రత్యేకంగా నిధులేమీ కేటాయించనందున దాని ప్రభావం రాష్ట్ర పద్దుపై పడనుంది. గతేడాది(2023-24) రాష్ట్ర బడ్జెట్‌లో కేంద్రం ఇచ్చే గ్రాంట్ల కింద రూ.41,259 కోట్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేయగా రూ.13,953 కోట్లు వచ్చాయి. ఈ ఏడాది(2024-25) రూ.21,075 కోట్లు వస్తాయని ఓటాన్ ఎకౌంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసినా ఏప్రిల్ నుంచి జూన్ వరకూ మొదటి త్రైమాసికంలో ఏమీ రాలేదు. పైగా తాజాగా కేంద్ర బడ్జెట్‌లో సైతం రాష్ట్రానికి ప్రాధాన్యం దక్కకపోవడంతో ఓటాన్ అకౌంట్‌లో చూపిన కేంద్ర గ్రాంట్ల మొత్తాన్ని ఇప్పుడు యథాతథంగా చూపాలా లేక తగ్గించాలా అనేది రాష్ట్ర మంత్రివర్గంలో నిర్ణయించనున్నారని సమాచారం. వివరాలు 2 పేజీలో

# జల కళ దిశగా రిజర్వాయర్లు

## శ్రీశైలంలోకి లక్షా 63 వేల క్యూసెక్కులు

### శ్రీరామసాగర్‌లోకి 24 వేలు.. తుంగభద్ర నుంచి నీటి విడుదల



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

కృష్ణా, గోదావరి బేసిన్లలోని రిజర్వాయర్లలోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. కృష్ణా బేసిన్‌లో శ్రీశైలంలోకి లక్షా 63 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, గోదావరిలో ఎగువన ఉన్న శ్రీరామసాగర్‌లోకి 24 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉంది. క్రమంగా రిజర్వాయర్లలో నీటిమట్టాలు పెరుగుతున్నప్పటికీ నిండటానికి మాత్రం భారీ వరద రావాల్సి ఉంది. శ్రీశైలంలోకి ఇదే ప్రవాహం మరో 15 రోజులు కొనసాగితే గానీ నిండే అవకాశం లేదు. అయితే తుంగభద్ర పూర్తిస్థాయి నీటిమట్టానికి దగ్గరగా ఉండి స్పిల్‌వే ద్వారానూ, విద్యుదుత్పత్తి ద్వారాను నీటిని విడుదల చేయడం ప్రారంభించడంతో శ్రీశైలంలోకి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఆలమట్టిలోకి ప్రవాహం పెరగడంతో విడుదల కూడా పెంచారు. నారాయణపూర్ రిజర్వాయర్‌లోకి క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, ఇది మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర జలసంఘం అంచనా వేసింది. దీనివల్ల రానున్న రెండు మూడు రోజుల్లో శ్రీశైలంలోకి వరద మరింతగా పెరిగే అవకాశం ఉంది. గోదావరిలో ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, సీలేరుల నుంచి భారీగా ప్రవాహం రావడంతో ధవళేశ్వరం వివరాలు 2 పేజీలో

# బడ్జెట్‌లో అన్యాయంపై పోరాటానికి మద్దతు



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

అధికారపక్షంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా తమది ప్రజల పక్షమేనని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే కేటీఆర్ ఉద్ఘాటించారు. తమకు రాజకీయ ప్రయోజనాలకన్నా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ జరిపే పోరాటానికి వివరాలు 2 పేజీలో

# పలు రైళ్లు నెల రోజుల పాటు రద్దు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

హైదరాబాద్ డివిజన్ పరిధిలో పనుల కారణంగా జోన్ పరిధిలోని పలు రైళ్లను దాదాపు నెల రోజుల పాటు రద్దు చేయాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు రద్దు కానున్న రైళ్ల వివరాల్ని బుధవారం ప్రకటించింది. గుంతకల్-బీదర్ (07671) ఆగస్టు 1-31 వరకు, బోధన్-కాచిగూడ (07275) ఆగస్టు 2-సెప్టెంబర్ 1, కాచిగూడ-గుంతకల్ (07670) ఆగస్టు 2-సెప్టెంబర్ 1, కాచిగూడ-రాయచూర్ (17693) ఆగస్టు 1-31, రాయచూర్-గద్వాల్ (07495) ఆగస్టు 1-31, గద్వాల్-రాయచూర్ (07495) ఆగస్టు 1-31, రాయచూర్-కాచిగూడ (17694) ఆగస్టు 1-31, కాచిగూడ-నిజామాబాద్ (07596)ఆగస్టు 1-31, నిజామాబాద్-కాచిగూడ (07593) ఆగస్టు 1-31, మేడ్చల్-లింగంపల్లి (47222) ఆగస్టు 1-31, లింగంపల్లి-మేడ్చల్ (47225) ఆగస్టు 1-31, మేడ్చల్-సికింద్రాబాద్ వివరాలు 2 పేజీలో



అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION



# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

మొదటిపేజీ తరువాత

**సవాళ్లు.. ప్రతి సవాళ్లు**

చర్చ సందర్భంగా తొలుత కేటీఆర్‌తో సీఎం, మంత్రుల వాగ్వాదం జరిగింది. తీర్మానం కాపీ తమకు అందలేదని కేటీఆర్ చెప్పగా... తీర్మానం ఇంకా పెట్టలేదని, చర్చ మాత్రమే ప్రారంభించామని రేవంత్ అన్నారు. కేటీఆర్ తన ప్రసంగంలో భాజపా, కాంగ్రెస్‌లను విమర్శిస్తుండగా.. మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ గురించే మాట్లాడాలని ఉపముఖ్యమంత్రి భట్టి సూచించారు. చివర్లో దిల్లీలో దీక్షకు కేసీఆర్‌ను రమ్మనాలని రేవంత్ పేర్కొనగా.. విపక్ష నేత పేరును సీఎం ప్రస్తావించారని, దానికి తాను సమాధానం చెబుతానని, మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని హరీశ్‌రావు కోరారు. ఇందుకు అంగీకరించకపోవడంతో భారాస సభ్యులు నిల్చొని నిరసన తెలిపారు. దీంతో భట్టి మాట్లాడిన తర్వాత అవకాశం ఇస్తానని సభాపతి చెప్పారు. ఆమేరకు అవకాశం ఇచ్చారు.

**తీర్మానంలో ఏముందంటే..**

భారతదేశం అన్ని రాష్ట్రాల సమాఖ్య అని, వాటి సమీకృత సమ్మిళిత అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని.. ఈ స్ఫూర్తిని విస్మరించిందని తీర్మానం పేర్కొంది. “కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు వివక్ష జరిగింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇదే ధోరణి కొనసాగించింది. విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను కేంద్రం చేపట్టాలి. కానీ, చట్టంలో పొందుపరిచిన హామీల అమలులో విఫలమైంది. దీని వల్ల తెలంగాణ ప్రగతిపై తీవ్ర ప్రభావం పడింది. తెలంగాణపై కేంద్రం అనుసరించిన తీరుపై ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసన తెలియజేస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేసి తెలంగాణకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలి” అని శాసనసభ తీర్మానం చేసింది.

# అభివృద్ధి.. సంక్షేమం

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

మొదటిపేజీ తరువాత

అభివృద్ధి రంగాలకే రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించనుందని తెలుస్తోంది. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ హామీల అమలుకు రూ.50 వేల కోట్లకు పైగా దక్కే అవకాశాలున్నాయి. బడ్జెట్ రూ.2.80 లక్షల కోట్ల నుంచి రూ.2.90 లక్షల కోట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. గురువారం ఉదయం 9 గంటలకు జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మొత్తం ఖరారు కానుంది. మంత్రివర్గం ఆమోదించిన అనంతరం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభలో పూర్తిస్థాయి పద్దును ప్రవేశపెడతారు. శాసనమండలిలో ఈ బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ పద్దు రూ.2.75 లక్షల కోట్లు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ప్రత్యేకంగా నిధులేమీ కేటాయించనందున దాని ప్రభావం రాష్ట్ర పద్దుపై పడనుంది. గతేడాది(2023-24) రాష్ట్ర బడ్జెట్‌లో కేంద్రం ఇచ్చే గ్రాంట్ల కింద రూ.41,259 కోట్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేయగా రూ.13,953 కోట్లు వచ్చాయి. ఈ ఏడాది(2024-25) రూ.21,075 కోట్లు వస్తాయని ఓటాన్ ఎకౌంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసినా ఏప్రిల్ నుంచి జూన్ వరకూ మొదటి త్రైమాసికంలో ఏమీ రాలేదు. పైగా తాజాగా కేంద్ర బడ్జెట్‌లో సైతం రాష్ట్రానికి ప్రాధాన్యం దక్కకపోవడంతో ఓటాన్ అకౌంట్‌లో చూపిన కేంద్ర గ్రాంట్ల మొత్తాన్ని ఇప్పుడు యథాతథంగా చూపాలా లేక తగ్గించాలా అనేది రాష్ట్ర మంత్రివర్గంలో నిర్ణయించనున్నారని సమాచారం.

**కీలక శాఖలకే అధిక కేటాయింపులు...**

రుణమాఫీకి రూ.30 వేల కోట్లు, రైతుభరోసాకు రూ.15 వేల కోట్లతో కలిపి వ్యవసాయ శాఖకే అత్యధికంగా దాదాపు రూ.50 వేల కోట్ల వరకూ కేటాయింపులుంటాయని తెలుస్తోంది. సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు, సాగునీటిపారుదలకు రూ.29 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.15 వేల కోట్లు, విద్యుత్‌శాఖకు రూ.15 వేల కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం గృహనిర్మాణశాఖకు రూ.8 వేల కోట్లు కేటాయించే అవకాశాలున్నాయి. పలు శాఖలు భారీగా నిధులు కావాలని ప్రతిపాదనలు అడిగాయి.

**రుణాల మొత్తం పెరగనుందా...?**

గతేడాది మొత్తం బడ్జెట్‌ను రూ.2.90 లక్షల కోట్లుగా చూపినా చివరికి ఆదాయం రూ.2.18 లక్షల కోట్లే వచ్చినట్లు కాగ్ నివేదికలో తెలిపింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రూ.49,625 కోట్ల రుణాలు కూడా కలిసి ఉన్నాయి. అలాగే రూ.2.19 లక్షల కోట్లలోపే మొత్తం వ్యయం ఉన్నట్లు తెలిపింది. బడ్జెట్‌లో పేర్కొన్నదాని కంటే రూ.71 వేల వ్యయం తక్కువగా ఉండటం ఏంటని, అంత ఆదాయం లేనప్పుడు బోగస్ ఆదాయ అంచనాలు ఎందుకని ప్రస్తుత ప్రభుత్వం ఆర్థికశాఖను ప్రశ్నించింది. ఈ నేపథ్యంలోనే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను గతేడాదికన్నా రూ.15 వేల కోట్లు తగ్గించి రూ.2.75 లక్షల కోట్లకే చూపారు. ఇప్పుడు కూడా వాస్తవికతకు దగ్గరగా బడ్జెట్‌ను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికశాఖను ఆదేశించింది. రాష్ట్ర బడ్జెట్ మొత్తాన్ని ఎంత చూపినా వాస్తవానికి ఆదాయం ఎంత వస్తుందనేది ముఖ్యం. అప్పులను పక్కనపెడితే పన్నులు, పన్నేతర ఆదాయం, కేంద్ర గ్రాంట్లు అన్నీ కలిపి చూస్తే గతేడాది మొత్తం రూ.1.69 లక్షల కోట్లు మాత్రమే వచ్చినట్లు కాగ్ పేర్కొంది. ఈ ఏడాది మరో 10 శాతం ఆదాయం పెరుగుతుందనుకున్నా మొత్తం ఆదాయం రూ.1.85 లక్షల కోట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. కొత్తగా ఈ ఏడాది రూ.59,625 కోట్ల రుణాలను తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్లో తెలిపింది. ఇప్పుడు రుణమాఫీ కోసమే ప్రత్యేకంగా రూ.30 వేల కోట్ల రుణాలను తీసుకుంటున్నందున ఈ ఏడాది తీసుకునే మొత్తం రుణాలు ఇంకా పెరిగే అవకాశాలున్నాయి.

గతేడాది పన్నేతర ఆదాయం కింద రూ.22,808 కోట్లు వచ్చింది. ఔటర్ రింగు రోడ్డు టెండర్లు, భూముల విక్రయం వంటివాటి ద్వారా ఈ ఆదాయం అదనంగా వచ్చింది. ఈ ఏడాది ఈ పద్దు కింద ఎంత ఆదాయాన్ని బడ్జెట్‌లో చూపుతారనేది కీలక ప్రశ్నగా మారింది.

**అప్పుల కిస్తీలే అసలు భారం...**

రాష్ట్ర ప్రభుత్వ వ్యయంలో పాత బాకీలపై కట్టాల్సిన కిస్తీలే అసలు భారంగా మారాయి. ఒక్క సాగునీటి ప్రాజెక్టులకే ప్రస్తుత ఏడాదిలో ఏకంగా రూ.16 వేల కోట్లను కిస్తీల కింద కట్టాల్సి ఉంటుందని సాగునీటిపారుదల శాఖ ఆర్థికశాఖకు ఇచ్చిన బడ్జెట్ ప్రతిపాదనల్లో తెలిపింది. అన్ని శాఖల పాత బాకీలకు నెలకు సగటున రూ.6 వేల కోట్లకు పైగా కిస్తీల కింద కట్టాల్సి ఉంటుందనేది రాష్ట్ర ప్రభుత్వ అంచనా. కొత్తగా దాదాపు రూ.60 వేల కోట్ల అప్పులు తీసుకున్నా పాతబాకీలపై కట్టే కిస్తీల మొత్తమే అంతకన్నా ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ నేపథ్యంలో అప్పుల రూపేణా తెచ్చే సొమ్ములో అభివృద్ధి పనులకు వెచ్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏమీ మిగలదు. ఆదాయం పెంచుకోవడానికి అన్ని మార్గాలను అన్వేషిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# బడ్జెట్‌లో అన్యాయంపై పోరాటానికి మద్దతు

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

మొదటిపేజీ తరువాత

అధికారపక్షంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా తమది ప్రజల పక్షమేనని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే కేటీఆర్ ఉద్ఘాటించారు. తమకు రాజకీయ ప్రయోజనాలకన్నా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ జరిపే పోరాటానికి భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కాంగ్రెస్‌కున్న 99 మంది ఎంపీలు పోరాడితే తమ నలుగురు రాజ్యసభ ఎంపీలు కలిసి వస్తారని చెప్పారు. “కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం” అనే అంశంపై శాసనసభలో బుధవారం ఆయన మాట్లాడుతూ... “మేం పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఇదే అంశంపై కేంద్రంతో పోరాడాం. లోక్‌సభలో భారాస లేకపోవడంతోనే ఈసారి బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది. తెలంగాణ నుంచి 8 మంది కాంగ్రెస్, 8మంది భాజపా ఎంపీలున్నారు. ఇప్పుడు కేంద్రం తత్వం కాంగ్రెస్‌కు బోధపడినట్లుంది. ఆంధ్రప్రదేశ్‌కు నిధులివ్వడం సంతోషమే. కానీ, మనకేమీ ఇవ్వలేదనే బాధ మాత్రం మన ప్రజలకుంది. తెలంగాణ హక్కులను ఎవరు హరించినా భారాస కొట్లాడుతుంది. ఆనాడు ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీలో కలిపితే బంద్‌కు పిలుపునిచ్చిందే తెరాస. 2016 ఫిబ్రవరి 12న తెలంగాణకు రూ.1.15 లక్షల కోట్లు ఇవ్వాలని కేసీఆర్ కేంద్రాన్ని అడిగారు. సీఐఏ, ఎన్ఆర్సీలను మేం నిర్ద్వంద్వంగా తిరస్కరించాం. బోరుమోటార్లకు మీటర్లను వ్యతిరేకించాం. ఓబీసీ గణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం.వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాం. నూకలు తినాలని కేంద్ర మంత్రి ఎద్దేవా చేసినప్పుడు దిల్లీలో ధర్నా చేశాం. యాచించడం కాదు... శాసించే స్థితిలో తెలంగాణ ఉండాలని ప్రొఫెసర్ జయశంకర్ ఏనాడో చెప్పారు. అప్పర్‌భద్రకు జాతీయహోదా ఇచ్చి పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు ఇవ్వలేదు. అయినా, మేం ఆగలేదు. వాయువేగంతో పర్యావరణ అనుమతులు తెచ్చి ఎన్నో ప్రాజెక్టులు పూర్తిచేశాం. దేశంలో 157 మెడికల్, 156 నర్సింగ్ కళాశాలలు ఏర్పాటుచేసి, తెలంగాణాకు ఒక్కటైనా ఇవ్వకుంటే... కేసీఆర్ సొంతంగా మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చారు. కేంద్రం గురుకుల పాఠశాలలు ఇవ్వకున్నా వెయ్యి ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 95% లోకల్ రిజర్వేషన్లు అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణనే. తలసరి ఆదాయంలో 12వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా మార్చిన ఘనత మాది. ఇప్పటికే 21సార్లు దిల్లీకి వెళ్లిన మీరు(సీఎం రేవంత్‌రెడ్డి) కేంద్ర బడ్జెట్‌లో ఏం సాధించలేకపోవడంతో ప్రజల్లో మొహం చెల్లదనే అసెంబ్లీలో చర్చ పెట్టి మభ్యపెట్టాలని చూస్తున్నారు’ అని మండిపడ్డారు.

# రాష్ట్రంపై ఇంత కక్షా?

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

మొదటిపేజీ తరువాత

రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం అంతులేని వివక్ష ప్రదర్శిస్తోందని, కక్షపూరితంగా వ్యవహరిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. విభజన హామీల అమలులో నిర్లక్ష్యం వహించిందని, రాష్ట్ర హక్కులకు భంగం కలిగించిందని, నిధుల కేటాయింపులో, వివిధ అనుమతులు ఇవ్వడంలో తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ‘రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం’ అనే అంశంపై శాసనసభలో జరిగిన చర్చలో, ఆ తర్వాత తీర్మానం ప్రవేశపెట్టే సమయంలో సీఎం మాట్లాడారు. సమాఖ్య స్ఫూర్తిని మోదీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిమిషం వరకు ప్రయత్నించామని, తెలంగాణపై కేంద్రం వైఖరి ఎలా ఉందో ప్రజలకు తెలియాలనే సభలో చర్చించి తీర్మానం చేశామని తెలిపారు. పార్లమెంటులో బిల్లులను ఆమోదింపజేసే విషయంలో మోదీ ప్రభుత్వానికి భారాస ఊడిగం చేసిందంటూ సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 2014 నుంచి పదేళ్లపాటు రాజ్యసభలో మోదీ ప్రభుత్వానికి మెజారిటీ లేకపోవడంతో అన్ని బిల్లులకు భారాస మద్దతిచ్చిందని ఆరోపించారు. దిల్లీలో దీక్ష చేసేందుకు ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే, పాలకపక్ష నేతగా తాను వస్తానని చెప్పారు.

**పునర్విభజన చట్టాన్ని అమలు చేయలేదు**

“ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ దేశ అభివృద్ధికి బాటలు వేశారు. ఆయన స్ఫూర్తితో ఇందిరా గాంధీ ఎన్నో సరళీకృత విధానాలను తీసుకొచ్చారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి.. ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత సోనియా గాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కావాల్సినవన్నీ విభజన చట్టంలో పొందుపరిచి.. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. పునర్విభజన చట్టం ప్రకారం పదేళ్లలో హామీలను పూర్తి చేయాల్సి ఉంది. గత పదేళ్లు తెలంగాణను కేంద్రం పట్టించుకోలేదు. భారాస ప్రభుత్వమూ పదేళ్లు నిలదీసి అడగలేదు. రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే కేంద్ర పెద్దలను కలిసి మా విజ్ఞప్తులు ఇచ్చాం. రాష్ట్ర ప్రయోజనాల కోసం మూడుసార్లు ప్రధానిని, 18సార్లు కేంద్ర మంత్రులను కలిశాను. తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాను. సమాఖ్య స్ఫూర్తిని కాపాడేలా.. ప్రజాస్వామ్య స్ఫూర్తితోనే ప్రధానిని కలిశాను తప్ప.. ఎవరి దగ్గరో వంగిపోవడానికో.. లొంగిపోవడానికో కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలతోనో నాకు ముఖ్యమంత్రి పదవి రాలేదు. ఎవరినో పెద్దన్న అంటే నాకు ఈ పదవి రాలేదు. ప్రజలే ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా వారి వద్దకు వెళ్లి.. దీన్ని సాధించాను.

**కేంద్రానికి రూపాయి ఇస్తే రూ.43 పైసలే తిరిగొస్తున్నాయి**

తెలంగాణ ఒక రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం తిరిగిస్తున్నది 43 పైసలే. బిహార్‌కు రూ.7.26 వెళ్తున్నాయి. గత పదేళ్లలో తెలంగాణ నుంచి కేంద్రానికి రూ.3.67 లక్షల కోట్లు వెళ్లాయి. కేంద్రం రూ.1.68 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చింది. పన్నుల్లో రాష్ట్రాలకు 42 శాతం వాటా ఇవ్వాలని 14వ ఆర్థిక సంఘం చెప్పింది. కేంద్రం 32 శాతమే పంచుతోంది. పన్నులు కాకుండా సెస్సుల రూపంలో వసూలు చేసుకుని రాష్ట్రాలకు ఎగ్గొడుతోంది. జీఎస్టీ కింద తెలంగాణ నుంచి కేంద్రానికి రూపాయి పోతే 30 పైసలు కూడా తిరిగిరావట్లేదు. పదేళ్లలో ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చింది కేవలం రూ.6 లక్షల కోట్లు. యూపీ నుంచి రూ.3.47 లక్షల కోట్లు పన్నులు వసూలైతే.. అక్కడ ఖర్చు పెట్టింది రూ.6.91 లక్షల కోట్లు.

**పదేళ్లూ భాజపాతో అంటకాగిన భారాస**

భారాస అధికారంలో ఉన్న పదేళ్లూ భాజపాతో అంటకాగింది. కేంద్రం జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు శాసనసభను కేసీఆర్ అత్యవసరంగా సమావేశపరిచి.. వంద శాతం మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. 2018 జులై 21న కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు భారాస వాకౌట్ చేసింది. 2019 జులైలో ఆర్‌టీఐ చట్టం సవరణ బిల్లు ఆమోదానికి రాజ్యసభలో 113 మంది ఎంపీలు మాత్రమే ఉంటే.. భారాస ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ ప్రత్యేక విమానంలో వెళ్లి మద్దతుగా ఓటేశారు. నోట్ల రద్దును కాంగ్రెస్ వ్యతిరేకిస్తే కేసీఆర్ స్వాగతించారు. నోట్ల రద్దు కారణంగా దేశ జీడీపీ 2 శాతం తగ్గి.. రూ.3.5 లక్షల కోట్ల మేర నష్టం వాటిల్లింది. 2017లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాంనాథ్ కోవింద్, వెంకయ్యనాయుడికి భారాస ఎంపీలు ఓట్లేశారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ బిల్లులను పాస్ చేయించారు. 2019 ఆగస్టులో అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాల సవరణ బిల్లుకు మద్దతిచ్చారు. 2018 ఆగస్టులో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్డీయే అభ్యర్థి హరివంశ్ నారాయణ్ సింగ్‌కు భారాస మద్దతిచ్చింది. 2020 డిసెంబరు 27న ప్రగతిభవన్‌లో కేసీఆర్ ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి.. సాగు చట్టాలను సమర్థించారు. పంటలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదంటూ.. ఆనాడు రైతు వ్యతిరేక నల్లచట్టాలకు మద్దతిచ్చారు. 2016 ఆగస్టు 7న కోమటిబండలో మిషన్ భగీరథ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ వచ్చినప్పుడు.. ‘మాకు రూ.50 వేల కోట్లు, రూ.లక్ష కోట్లు వద్దు.. మీ ఆశీర్వాదం, ప్రేమ ఉంటే చాల’ని కేసీఆర్ అనలేదా? భాజపాకు ఇంత మద్దతిచ్చిన భారాస.. ఆనాటి నుంచి నేటివరకు పోరాటం చేశానంటూ సభను తప్పుదోవ పట్టిస్తోంది.

**అసమర్థ పాలనతోనే రాష్ట్రం దివాలా**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై బుధవారం ఉదయం పార్లమెంటు మెట్లపై సోనియా, రాహుల్, ఖర్గే మా ఎంపీలతో కలిసి కూర్చుని ధర్నా చేశారు. భారాస రాజ్యసభ సభ్యులెక్కడున్నారు? భాజపాలో విలీనం కోసం ఇంటింటికి తిరిగి.. చీకట్లో అందర్నీ కలిసొచ్చి.. ఇప్పుడు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.గొప్పుగా చెప్పుకొనే జీడీపీ గురించి ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వాస్తవాలు బయటపెడతాను.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం 25 జూలై 2024
హైదరాబాద్

# పత్తి పంటను రాత్రికి రాత్రి దున్నేసిన గుర్తుతెలియని వ్యక్తులు



అక్షరవిజేత మల్దకల్:
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారము నుండి బూడిదపాడు వెళ్లే మార్గంలో బిజ్వరం గ్రామానికి చెందిన బోయ పరమేష్ అనే రైతు పొలంలోసిడి పత్తి చేనును రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ తో దున్ని వేయడం జరిగింది ఈ సిడి పత్తి విలువ 2 లక్షల రూపాయల వరకు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది

# ఎంపీపీ స్పెషల్ పాఠశాలలో విద్యా విధానంపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం



అక్షర విజేత, గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ఎం. పి. పి. ఎస్ (స్పెషల్) పాఠశాల నందు బుధవారం శిక్షా సప్తాహ్ 3వ రోజు కార్యక్రమం లో భాగంగా క్రీడా దినోత్సవం నిర్వహించి, తల్లి తండ్రులను భాగస్వాములు చేయుట జరిగినది.అనంతరం తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్. ఈ.పి 2020 జాతీయ విద్యా విధానం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖాధకారి -2 కె. ఆర్. ఎస్.వి.వి. అప్పారావు హెచ్. ఎం. ఆర్.రామకృష్ణ, పి. శ్రీనివాస్, ఎం. నిరంజన్ కుమార్, కె. వెంకటరావు , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సువర్ణరాజు




అక్షర విజేత, గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం, యర్నగూడెంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ప్రారంభించారు
జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తుకు దేశ భవితకు జనసేన పార్టీ స్థాపించి దశాబ్ద కాలంగా ఎన్నో సేవా కార్యక్రమాలు పోరాటాలు చేస్తూ ఎనలేని కృషి చేస్తున్నారని అందులో భాగంగా జనసేన పార్టీ కార్యకర్తలకు ఏవిధమైన ప్రమాదం జరిగినా అండగా ఉండేందుకు వారిని ఆదుకోవాలనే మహోన్నత లక్షంతో పార్టీ సభ్యత్వం కలిగిన వారికి భరోసాగా ఇన్సూరెన్స్ కల్పించారని తెలుపుతూ కూటమితో సమన్వయంగా జనసేన కార్యకర్తలు ముందుకు సాగుతూ పార్టీ మహోన్నత ఆశయాలను జనసైనికులు వీరమహిళలు ముందుకు తీసుకువెళ్లాలని సువర్ణ రాజు సూచించారు
కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కాట్నం గణేష్, పుట్టా సాయి, బళ్ళ రాము, వర్ధినీడి నరేంద్ర, నూకల కరుణాకర్, పుట్టా స్వామి, చౌటుపల్లి స్వామి, పోతుల భరత్, కాట్నం సురేష్ కుమార్, రామకోటి సూరి బాబు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గట్టు మండలం కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు...

## ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేసి,కేక్ కట్ చేసిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు





అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు గట్టు మండలం కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పార్టీ సీనియర్ నాయకులు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,బాసు గోపాల్,ఎల్లం దొడ్డి రాజు నాయుడు,మాచర్ల లోకేష్,బాసు బొజ్జయ్య,బోయల గూడెం వాల్మీకి నాగరాజు, రాయాపురం వీరేష్,గట్టు టీఆర్ఎస్ వెంకటేష్,కంగారు తిమ్మప్ప,తిమ్మారెడ్డి,రాజు గోపాల్, ఎస్ ఇ రాజు,దోర్నాల వీరేష్,కర్రెప్ప పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గద్వాల టిఆర్ఎస్ నాయకులు

## ఉద్యమ ప్రస్థానంలోనే కాదు.తెలంగాణ ఉజ్వల ప్రగతి ప్రస్థానంలోనూ.చెరగని సంతకం..కల్వకుంట్ల తారకరామారావు



అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:
జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు .బాసు హనుమంతు నాయుడు,ఆగమైతది అనుకున్న హైదరాబాద్ ను.ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరగని శ్రామికుడు..కేటిఆర్ తన చెమటను, తన రక్తాన్ని.. తన మేథస్సును..తెలంగాణ ఎకనమిక్ ఇంజన్ కు ఇంధనంగా మలిచి.. యువత భవితకు.. బంగారు బాటలు వేసిన దార్శనికుడు.. కేటిఆర్ దిగ్గజ కంపెనీలన్నింటికీ.. తెలంగాణను డ్రీమ్ డెస్టినేషన్ గా..ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్ గా మార్చిన. పట్టువదలని విక్రమార్కుడు మన కేటిఆర్ సంక్షేమం సముద్రమంతా.. అభివృద్ధి ఆకాశమంతా
అన్నట్టుగా సాగిన పదేళ్ల పాలనకు పునాదిరాళ్లు వేసి..నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నవతరం విజనరీ.. కేటిఆర్ సిరిసిల్ల నుంచి సిలికాన్ వ్యాలీ వరకూ.కామన్ మ్యాన్ నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకూ.ప్రతి ఒక్కరిని మెప్పించి ఒప్పించిన ధీరోదాత్తమైన నాయకుడు.. కేటిఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ఏకైక ఆశయంగా..ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో కదంతొక్కుతున్న కార్యదక్షుడు కేటిఆర్ కి 4 కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుతెలంగాణ గడ్డపైనే కాదు..విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈ వేగుచుక్క...మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..మన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నేత కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు.బాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

# గద్వాల డ్రైనేజీ సమస్యలను తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు





అక్షరవిజేత గద్వాలటౌన్:
ఇటీవలే కురిసిన వర్షాల కారణంగా 9వ వార్డు రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీలలో వర్షం నీరు నిలిచిపోవడంతో కౌన్సిలర్ శ్రీమాన్ నారాయణ పిలుపు మేరకు వెళ్లి సమస్యలను తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్
గద్వాల పట్టణం 9వ వార్డ్ రాఘవేంద్ర కాలనీ రాయచూరు రోడ్డు సమీపంలో గల ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధాన డ్రైనేజీలలో ఎక్కడపడితే అక్కడ వర్షం నీరు నిలిచిపోవడంతో కాలనీ వాసుల పిలుపు మేరకు మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్,వార్డ్ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ వెళ్లి కాలనీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ..
జె సి బి ద్వారా డ్రైనేజీల చుట్టూ ప్రక్కల పేరుకుపోయినపిచ్చి మొక్కలు చెత్త చెద్దరాలను శుభ్రం చేయించారు. అదేవిదంగా షాప్ యాజమాన్యం షాపుల ముందర ఉన్న సీసీ బెడ్డులను తగ్గు ఎత్తులు వేయడం తో మురికి కాలువ పూడికతీత పనులకు అవకాశం లేనట్లు చేశారు. అందువలన చిన్నపాటి వర్షాలకే డ్రైనేజీల్ నిండిపోయి రోడ్లపైకి వర్షం నీరు చేరడంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అతి త్వరలోనే ప్రభుత్వ నిధులు వచ్చిన వెంటనే డ్రైనేజీల సమస్యలను తలెత్తకుండా చేస్తామని చైర్మన్ కేశవ్ కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది.కౌన్సిలర్ శ్రీమన్నారాయణ మరియు కాలనీ వాసులు బి ఎస్ కేశవ్ కి ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు మోక్రం నాగరాజు రామకృష్ణ అఫీజ్ సాబ్ కమ్మరిరాము వడ్డేకృష్ణ జగదీష్ గోనెగండ్ల మరియు వార్డ్ ప్రజలు మున్సిపల్ అధికారులు జవాన్లు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సోలిపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-యువతకు ఆదర్శం కేటీఆర్**
**-విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన బీఆర్ఎస్ యువనాయకులు మురళీ కృష్ణ యాదవ్**



అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా షాద్ నగర్ మున్సిపాలిటీలోని సోలిపూర్ ప్రాథమిక పాఠశాలలో పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్ ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్ బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, రవి యాదవ్, లక్ష్మీ నరసింహ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, వెంకటేష్ గౌడ్, రమేష్ యాదవ్, అడ్డు, అశోక్, పులిజాల నవీన్, భువనేష్, గుడ్డు యాదవ్, భాస్కర్, బళ్ళు, పాండు, కొండ మల్లేష్, వెంకటేష్ గుప్తా, దుమ్మని నవీన్, రహమత్ అలీ, గోపాల్, రాజశేఖర్, శ్రీకాంత్, విజయ్ యాదవ్, చందర్, వెంకటేష్, నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాలమ్మ అమ్మవారి ఉత్సవం సందర్భంగా పలు పూజలు



అక్షర విజేత, గోపాలపురం

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో గ్రామదేవత గంగాలమ్మ ఉత్సవాన్ని గ్రామస్తులు బుధవారం ప్రారంభించారుఅమ్మవారికి ఇష్టమైన ఆషాఢ మాసంలో ప్రతీ యేటా ఉత్సవాన్ని నిర్వహిస్తారుపాడి పంటలతో ఆయుర్ ఆరోగ్యాలతో గ్రామం శోభిల్లాలని అనాదిగా గ్రామస్తులు ఉత్సవాన్ని నిర్వహిస్తారుముందుగా గణపతి పూజ చేసి పాలూ పొంగలి కార్యక్రమాన్ని నిర్వహించి లలితా సహస్రనామాలతో గీతా పారాయణం గావించి కార్యక్రమాన్ని నిర్వహించారుఅమ్మవారి పుట్టింటి వారైన సింహాద్రి అత్తింటి వారు వుండవల్లి కుటుంబీకుల సమక్షంలో కార్యక్రమ నిర్వహణ జరుగుతుంది జూలై 31 తేదీన వూరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు

# కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ఆశించినంత ప్రయోజనం దక్కలేదు

### -చిన్ని కృష్ణారావు చాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు

అక్షర విజేత ఖమ్మం :-



కేంద్ర బడ్జెట్లో వ్యాపార రంగానికి ప్రాధాన్యత లేదని చాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు అన్నారు. గతంలో లేని విధంగా 15 ఏళ్లు దాటిన ఇండ్లు మరియు ప్లాట్లు పై 12.5 శాతం పన్ను విధించారని పేర్కొన్నారు. బంగారం వెండి లోహాల కొనుగోలుపై 15 శాతం మేర సుంకం తగ్గించడం ఉపశమనం కలిగించే అంశమనితెలిపారు.వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నిచ్చిన,రాష్ట్రానికి ఆశించినంత ప్రాధాన్యత ద క్క లేదని చెప్పారు.

# దేవరకొండ మొక్కలను తొలగించాలని వినతి..



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ పట్టణ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన ప్రమాదకరమైన మొక్కలను తొలగించాలని బీసీ సంఘం నాయకులు, మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. సామాజికవేత్త శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపై డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన కోనో కార్పస్ ప్రమాదకరమైన మొక్క అన్నారు. వాటి నుంచి ఉదర, శ్వాసకోశ సంబంధ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, వెంటనే మొక్కలను తొలగించాలని కోరారు.

# కేంద్ర బడ్జెట్ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఊతం

### -యువమోర్చ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీధర్ గౌడ్

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి



ప్రతినిధి:కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుందని, యువత నైపుణ్యాభివృద్ధికి దోహద పడుతుందని భారతీయ జనతా యువమోర్చ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీధర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం అన్ని రంగాల్లో పురోగమించేందుకు మంగళవారం పార్లమెంట్ లో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ దోహద పడుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి కోసం గతం కంటే మిన్నగా ఏకంగా రూ.2.66 లక్షల కోట్లు కేటాయించారన్నారు. ముద్ర రుణాల పరిధిని రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచారని, దీనివల్ల వ్యాపారాలు చేసే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

# చొప్పదండి నూతన మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో చొప్పదండి జువ్వాడి చొక్కా రావు మార్కెట్ కార్యాలయంలో జరిగింది. చైర్మన్ గా కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ గా మునిగాల రాజేందర్ , సభ్యులుగా చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, ఎల్లాల ఆదిరెడ్డి, కొత్తపల్లి నవీన్, పత్తిపాక నరేష్, జాతరగొండ ఓదయ్య , చిలుక సంజీవ్ లతో పాటు అడ్తిదారుల కోటాలో నుండి యాంసాని సాంబమూర్తి, పట్టూరి కిషన్ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి కమిటీ సభ్యులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, మణిశంకర్ రెడ్డి, గుండేటి విజయ్, తాంద్ర వేణుగోపాల్, విద్యాసాగర్, బత్తిని తిరుపతి, వడ్లూరి శ్యామ్, బండారి ఆంజనేయులు , జక్కుల జనార్దన్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలో ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ. కల్వకుంట్ల తారక రామారావు. 48 వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిమండల పార్టీ అధ్యక్షులు బల్గూరి,తిరుపతిరావు. మరియు మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులందరికీ కేకు తినిపించి . కేటీఆర్ కి మొగుళ్లపల్లి మండల బి అర్ ఎస్ పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**మండల పార్టీ అధ్యక్షులు మరియు మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ.. .......**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నూతన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగములో కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత కేటీఆర్ గారిదే అని వారి చేసిన సేవలను కొనియాడారు. కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండి, రాబోయే కాలములో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమములో కీలక భూమిక పోషించాలని వారి యువ నాయకత్వం భవిష్యత్తులో రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలుపుతూ మరొక్కసారి కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమములో సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చదువు అన్న రెడ్డి, మాజీ సర్పంచులు నైన కంతి ప్రభాకర్ రెడ్డి, సూరం నేని రవీందర్రావు, బిఆర్ఎస్ నాయకులు ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, దేవుని కుమార్, నేర్పటి శ్రీనివాస్, జన్నె రాజు, మహమ్మద్ తాజుద్దీన్, మరియు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కేటీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు...



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా భూపాలపల్లి మాజీ శాసన సభ సభ్యులు గండ్ర వెంటరమణారెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అదే విధంగా భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.పుట్టిన రోజు వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# వనాలు-మానవాళి వరాలు కమిషనర్ ప్రసన్న రాణి





అక్షర విజేత సిద్దిపేట

కోమటి చెరువు నెక్లెస్ రోడ్డు పైన మొక్కలు లేని ఖాళీ ప్రాంతంలో గులాబీ మొక్కలను కమిషనర్ ప్రసన్న రాణి నాటారు. వనాలు మానవాళి వరాలన్నరు. సిద్దిపేట పట్టణం పచ్చదనంతో విలసిల్లుతోంది అని ప్రతి ఒక్కరూ కూడా మొక్కలకు నీరు పోసి సంరక్షించాలన్నారు. నేడు మొక్కలను మనం నాటి సంరక్షిస్తే అది చెట్టు అయి మనకు నీడను,పండ్లను ఇస్తుందన్నారు. అంతేకాకుండా వర్మీ కంపోస్ట్ యార్డ్ లో తడి చెత్త ద్వారా తయారవుతున్న ఎరువును మొక్కలకు వేయడం జరిగింది. కార్యక్రమంలో మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్), డాక్టర్.స్వామి (డెంటల్ డాక్టర్) తదితరులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

# హెడ్ కానిస్టేబుల్ ఈ. బాలరాజ్ సస్పెండ్

అక్షర విజేత సిద్దిపేట

ఈ. బాలరాజ్, హెడ్ కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ మర్కుక్ పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన పోలీస్ ఉన్నతాధికారులు.పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

అక్షరవిజేత,పాపన్నపేట



మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డిని బుధవారం మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య పరామర్శించారు. హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో శశిధర్ రెడ్డికి వైద్యులు స్టంట్ వేసి శస్త్రచికిత్స చేశారు. ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నాయకులు శేరి సుభాష్ రెడ్డి సైతం ఆసుపత్రిలో శశిధర్ రెడ్డిని పరామర్శించారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా..



అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో

హైదరాబాద్ లో అసెంబ్లీ లో కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కేటీఆర్ కి హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం 25 జులై 2024
హైదరాబాద్


## ముంపు ప్రాంత ప్రజలకు భోజనం అందజేసిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు.






అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మేడిపల్లి,అల్లూరినగర్ గ్రామాలలో కొన్నిరోజుల క్రితం పెదవాగు ప్రాజెక్టు తెగి వరద ప్రవాహానికి ఇల్లు,సర్వస్వం కోల్పోయిన బాధితులకు జీలుగుమిల్లి ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు,ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు కు వచ్చిన భారీ వరద నీటి ధాటికి ప్రాజెక్టు కట్టతెగి వరద నీరంతా ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మేడిపల్లి, అల్లూరి నగర్ గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఇల్లు,సామాగ్రి అంతా పూర్తిగా నష్టపోయారు.వారికి తమవంతు సాయంగా ఈరోజు జీలుగుమిల్లి ప్రజా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పాలడుగుల రామకృష్ణ,అధ్యక్షులు కొప్పుల సాయి ఆధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిట్టిబొమ్మ శ్రీను,ఉపాధ్యక్షులు చాపల లక్ష్మణ్,కార్యదర్శి సిరిశెట్టి రాఘవులు,డి.లోకేష్,కడిమి సాయి,ఉస్సే సునిల్,బట్టు సందీప్,కూరకుల సత్యనారాయణ, కె.రామాంజనేయులు,జాలా వంశీ,ఎం.జయంత్ ,బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం

### -డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరించారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మండ రవీందర్ గౌడ్ మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికసిత్ భారత్ లో తెలంగాణ భాగం కాదన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం తీరు ఉన్నదని ఆయన ధ్వజమెత్తారు. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు లేకపోవడం దారుణం అన్నారు. ఓట్లు, సీట్లు మాత్రమే తెలంగాణ నుంచి కావాలి. కానీ..తెలంగాణ ఆత్మగౌరవం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదని మరోసారి రుజువైందన్నారు. బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరుతూ ఢిల్లీకి 14 సార్లు వినతి పత్రాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఏలాంటి నిధులు కేటాయించలేదన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోడీని పెద్దన్నగా భావించి..తెలంగాణకు న్యాయం చేయాలని, నిధులు కేటాయించాలని ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులను కోరిన ప్రయోజనం లేదన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇవాళ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పి..విష ప్రచారంతో తెలంగాణలో గెలుచుకున్న 8 పార్లమెంట్ సీట్లకు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఖమ్మం నగర టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా వారి జన్మదిన వేడుకలు ,ఖమ్మం నగర బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు తొలుత స్థానిక 53వ డివిజన్ ఎన్ఎస్పి క్యాంప్ రామాలయం రోడ్డు నందు మొక్కలు నాటి అనంతరం జీవన సంధ్య వృద్ధాశ్రమం నందు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియపరిచారు అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణి పంపిణీ చేశారు , 24వ డివిజన్ మహిళా నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా ఆధ్వర్యంలో వారి డివిజన్ నందు ఇంటి పెద్దదిక్కు కోల్పోయి వారి పిల్లలకు స్కూల్ ఫీజు కట్టలేని దుస్థితిలో ఉన్న నిరుపేద కుటుంబానికి పిల్లల స్కూల్ ఫీజ్ మరియు దుస్తులు నిత్యావసర సరుకులు పంపిణి చేసి కేక్ కటింగ్ చేసినారు,23డివిజన్ యూత్ నాయకుడు మునాఫ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు చెట్లు నాటే కార్యక్రమం చేయడం జరిగింది తదనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కలవకుంట్ల తారక రామారావు ఉద్యమ ప్రస్థానం లోనే కాదు ,తెలంగాణ ఉజ్వల ప్రగతి ప్రస్థానంలోనూ చెరగని ముద్ర వేసుకున్నారు, ఆగమైతది అనుకున్న హైదరాబాదును ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరగని శ్రామికుడు ,తన చమటను, తన రక్తాన్ని ,తన మేధస్సును, తెలంగాణ ఎకనామిక్ ఇంజన్ కు ఇంధనంగా మలిచి యువత భవితకు బంగారు బాటలు వేసిన దార్శనికుడు ,దిగ్గజ కంపెనీలన్నింటికీ తెలంగాణను డ్రీమ్ డిస్టినేషన్ గా ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్ గా మార్చిన పట్టువదలని విక్రమార్కుడు, సంక్షేమం సముద్రమంతా అభివృద్ధి ఆకాశమంతా అన్నట్టుగా సాగిన పదేళ్ల పాలనకు పునాది రాళ్లు వేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నవతరం విజనరీ కేటీఆర్. సిరిసిల్ల నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కామన్ మ్యాన్ నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకు ప్రతి ఒక్కరిని మెప్పించి ఒప్పించిన ధీరోదాత్తమైన నాయకుడు కేటీఆర్, తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏకైక ఆశయంగా ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో కదం తొక్కుతున్న కార్య దక్షుడు మన కల్వకుంట్ల తారక రాముడు ,కేటీఆర్ కి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, తెలంగాణ గడ్డపైనే కాదు విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈ వేగుచుక్క మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కేటీఆర్ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు.

ఈకార్యక్రమంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, పల్లా రోస్ లీనా,పగడాల శ్రీవిద్య, మోతారపు శ్రావణీ సుధాకర్ , రుద్ర గాని ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, దండా జ్యోతి రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్,మొక్కల రాజేష్, %దీ=చా% పార్టీ నాయకులు మచ్చ నరేందర్, పళ్ళ రాజశేఖర్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు తాజ్, న్యాయవాది జేఏసీ నాయకులు బిచ్చల తిరుమలరావు,దేవ భక్తిని కిషోర్, పిఏ కిరణ్ ,నగర ప్రచార కార్యదర్శి షకీనా, ఉస్మాన్, చంద్రకాని శ్రీనివాస్, షేక్ అబ్బాస్,సైదా హుస్సేన్, ఖాసిం,ఆరెంపుల వీరభద్రం, మాతంగి అనిల్ ,నెమలి కిషోర్ ,నార్మళ్ళ వెంకన్న, సూత్రాల శ్రీనివాస్, ఇలియాజ్, బండారు శ్రీనివాస్,తలారి కిట్టు, ఖాదర్, వెంకట్, చంద్రకాంత్ లింగయ్య, ఆలకుంట రవి, ఎల్లయ్య,గుంటి రాజు, పిట్టల హరి, శ్రీను,బొల్లం నరసింహారావు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నుంచి అక్రమంగా ఇసుక తరలింపు

**-అక్రమంగా 4 లక్షల టన్నుల విక్రయాలు**

**-4 గుత్తేదారు సంస్థలు బ్లాక్లిస్టులోకి**

**-ఐదుగురు ఔట్సోర్సింగ్ సిబ్బంది తొలగింపు**



అక్షర విజేత నిజాంసాగర్

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మంజీరా నదిలో చెక్ డ్యామ్ పేరు చెప్పి గత నాలుగేళ్లుగా అక్రమంగా ఇసుక దోచుకున్నారు . ఈ విషయంపై వరుస కథనాలు ప్రచరించినప్పటికీ, ఇసుక గుత్తేదారులు, ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులు కుమ్మక్కై వే బిల్లులు లేకుండా మంజీరా నది నుంచి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలించకపోయినట్లు ఇటీవల నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ విషయంపై అక్రమ ఇసుక బకాసురులపై ప్రభుత్వం చర్య తీసుకుంది. అధికార బలం, కండబలం, ఆర్థిక బలంతో మంజీరా నదిలో నాలుగేళ్లుగా అక్రమ ఇసుక దందా కొనసాగుతూ వస్తుంది. ఈ విషయంలో గత గులాబీ పాలకులు ఇసుక అక్రమ దారులకు అండగా నిలవడంతో భారీ ఎత్తున ఇసుక మంజీరా నది నుంచి తరలిపోయి, మట్టి తేలింది ఈ మట్టిపై పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడివిగా మారింది. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించింది.కామారెడ్డి జిల్లాలోని మంజీరా నది పరీవాహక ప్రాంతంలో లక్షల టన్నుల ఇసుక ఆక్రమ విక్రయాలపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. అటు గుత్తేదారులు, ఇటు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ టీజీఎం డీసీ సిబ్బంది కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి జేబులు నింపుకొన్న ఉదంతంలో నాలుగు గుత్తేదారు సంస్థల బ్యాంకు గ్యారంటీని జప్తు చేయడంతో పాటు ఆ సంస్థలను బ్లాక్ లిస్టులో చేర్చింది. ఐదుగురు పొరుగుసేవల సిబ్బం దీని విధుల నుంచి తొలగించింది. ప్రాజెక్టు ఆఫీసర్కు మెమో ఇచ్చినట్లు జారీ చేసింది. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వం సుమారు రూ.12 కోట్ల ఆదాయం నష్టపోయినట్లు సమాచారం. కామారెడ్డి జిల్లా బిచ్కుంద, బీర్కూరు మండలాల పరిధిలో మంజీరా పరీవాహక ప్రాంతంలోని పట్టాభూముల్లో ఇసుక తవ్

# భారీగా బెల్లం పట్టివేత.. ముగ్గురు వ్యక్తుల అరెస్టు

### 5180 కిలోల బెల్లం పట్టివేత ముగ్గురు వ్యక్తుల అరెస్టు, వాహనం సీజ్







అక్షర విజేత, తాండూరు:

ప్రభుత్వ అదేశాలతో తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆగస్టు 31 నాటికి రాష్ట్రంలో ఎక్కడ కూడ నాటుసారా తయారీ, అమ్మకాలు, రవాణ లేకుండా చేయాలని దాడులు నిర్వహిస్తున్నారు. కాని కొంద%-%రు అక్రమార్కులు మాత్రం తండాలకు నల్ల బెల్లాన్ని తరలించి సొమ్ము చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో నాటుసారా తయారీకి అవసరమైన బెల్లాన్ని కర్ణాటక ప్రాంతంలో కొనుగోలు చేసి వికారాబాద్ జి ల్లా ఓమ్లానాయక్ తండాకు తరలిస్తు ఉండగా ఎక్సైజ్ డీటీఎప్ పోలీసులు పక్క సమాచారంతో కర్ణాటక నుంచి వికారాబాద్కు రవాణ అవుతున్న బెల్లం వ్యాన్ను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే..కర్ణాటక రాష్ట్రంతోని కుంచవరం అనే ప్రాంతం నుంచి ముగ్గురు వ్యక్తులు ఒక వ్యాన్లో 5180 కేజీల బెల్లాన్ని తరలిస్తున్న సమాచారంతో ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్ గౌడ్, డిటిఎఫ్ ఎస్సై ప్రేమ్కుమారులు పట్టుకున్నారు . అక్రమంగా వ్యాన్లో తరలివెలుతున్న వ్యాన్ను పెద్దాముల్ మండలం ఓమ్లానాయక్ తండా వారులో మంగళవారం పట్టుకున్నారు. వ్యాన్లో పరిశీలించగా నాటుసారాకు వినియోగించే నల్లబెల్లం ఉంది. సంబంధిత బెల్లాన్ని స్వాధీనం చేసుకోని తూకం వేయగా 5180 కిలోల బెల్లంగా ఉంది. బెల్లంతో పాటు నాటు సారా లిక్కర్ను కూడ పట్టుకున్నట్ల ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్ తెలిపారు. కర్ణాటకలో రూ. 40కిలో చొప్పున కొనుగోలు చేసిన ఈ బెల్లాన్ని తండాల్లో రూ.60 నుంచి రూ100 వేరకు అమ్మకాలు జరుపుతారని సమాచారం. సుమారు బెల్లం విలువ రూ. 4.14 లక్షల మేర ఉంటుందని, వ్యాన్ మరోరూ. రెండు లక్షలు ఉంటుందాని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కేసులో రాథోడ్ పాండు నాయక్, రాథోడ్, ఓం సింగ్, రాథోడ్ సచిన్లను రిమాండ్ చేశారు. గతంలో పాండ్ అనే వ్యక్తి ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు రికార్డులో ఉందని పాండుపైరూ. 2 లక్షల జరిమానా వేసే అవకాశాలు పడే అవకాశాలు ఉంటాయని ఈఎస్ తెలిపారు. బెల్లంఅక్రమంగా రవాణ అవుతున్న వాహనాన్ని డీటీఎప్ ఎస్సై ప్రేమ్ కుమార్ తోపాటు సిబ్బంది విష్ణు, హన్మంతు, శివ, రవి కుమార్లు ఉన్నారు. వీరితోపాటు ఏఈఎస్ శ్రీనివాసరెడ్డి, తాండర్ సీఐ గంగాధార్ పాల్గన్నారు. బెల్లాన్ని పట్టుకున్న డీటీఎప్ బృందాన్ని ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వీబీకమలాసన్రెడ్డి, డిప్యూటి కమిషనర్ ధశరథ్ అభినందించారు.






## కేటీఆర్ పుట్టిన వేడుకలు



అక్షరవిజేత ఎర్రుపాలెం:
తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఎరుపాలెం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పంబిసాంబశివరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూరపనేని రామకోటేశ్వరరావు, స్థానిక ఎంపిటిసి షేక్ మస్తాన్వలి పెద్ద గోపురం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు,మండల కార్య దర్శి శ్రీనివాసరెడ్డి, యువజన నాయకులు కొండపాటి సాంబశివరావు, సిపాలశెట్టి తిరుపతిరావు,కుమార్, దేవరకొండ రవి,కొత్తపాలెం గ్రామ శాఖ హరి శివ, నాగమల్లేశ్వరరావు,గద్దల శ్రీనివాసరావు, బండారు రాంబాబు,అభిమానులు కార్యకర్తలు పాల్గొని కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు

### దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల నాయకులు అందుగుల సైదులు ఆధ్వర్యంలో పోలేపల్లి ఎక్స్ రోడ్లో ఘనంగా నిర్వహించారు...



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
పోలేపల్లి యువతకు మార్గ నిర్దేశకులు మాజీ మంత్రి కేటీఆర్ అభివృద్ధిలో రాష్ట్రానికి వన్నె తెస్తూ దేశంలో అగ్రస్థానంలో రాష్ట్రం తెలంగాణ ఐటి కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాలని బిఆర్ఎస్ మండల నాయకులు అందుగుల సైదులు అన్నారు పోలేపల్లి ఎక్స్ రోడ్లో మాజీ మంత్రి కేటీఆర్ బర్త్డే పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ఎస్సీ సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ మాజీ సర్పంచ్ సల్వాది పెద్దులు నాగిళ్ల రాఘవేందర్ గోపి నాగరాజు రాంబాబు ప్రవీణ్ కుమార్ నరసింహ శ్రీను లక్ష్మయ్య నవీన్ ఈశ్వర్ నాగయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు' సోదరులతో కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి భేటీ

### తాండూరు రాజకీయాలు, అభివృద్ధిపై చర్చ



అక్షర విజేత,తాండూరు:
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవిలతో వికారాబాద్ జిల్లా తాండూరు కాంగ్రెస్ నాయకులు, అర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. . పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీగా ఘన విజయం సాధించిన మల్లు రవికి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాండూరు నియోజక వర్గ అభివృద్ధి గురించి అవసరమైన పనుల గురించి, అలాగే తాండూర్ నియోజక వర్గ రాజకీయాలపై వారు మాట్లాడారు.

## అదుపు తప్పితే అంతే సంగతి

### మరమ్మత్తులకు నోచుకోని కల్వర్టు

### నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో యూదా పుణ్యక్షేత్రం గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లే దారిలో మోరి కల్వర్టు నిర్మించారు. చిన్నపిల్లలు బడికి వెళ్లాలన్నా పెద్దవారికి ఆరోగ్య పరిస్థితి బాగా లేక హాస్పటల్ వెళ్లాలంటే ఈ కల్వర్టు కచ్చితంగా దాటాల్సిందే . కల్వర్టు దాటాలంటే కల్వర్టు మధ్యలో పెద్ద రంధ్రం పడి నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం గమనర్హం. పూర్తి వివరాలలోకి వెళితే వికారాబాద్ ప్రభుత్వాసుపత్రి సెయింట్ జోడ్స్ సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నత అధికారుల కార్యాలయం వెళ్లాలంటే ఈ కల్వర్టు దాటాల్సిందే కానీ ఎప్పుడూ ఏ ప్రమాదం ముంచుకొస్తుందో ఎవరికి తెలియదు. ప్రతిరోజు ఎల్ కె జీ నుండి ఐదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరో ఒకరు కల్వర్టు పై ఏర్పడిన రంధ్రంలో ఎవరో ఒకరు పడి దెబ్బలు తగిలించుకోవాల్సిందే. ఎన్నో ఆటోలు, ఎన్నో కార్లు ఎన్నో బైకులు ఈ రంధ్రంలో చిక్కుకొని కింద పడ్డ దాఖలాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇంత జరిగిన మన అధికారులకు మాత్రం ఏమి పట్టదన్నట్టు వ్యవహరిస్తున్నారు. రోజు ఎంతోమంది జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు వస్తుంటారు వెళ్తుంటారు. పైగా మార్చురీ కూడా ఇటువైపే ఉండటం విశేషం. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కాబట్టి రోజుకు ఒకటి రెండు శవాలు కచ్చితంగా మార్చరికి వస్తుంటాయి. బాధలో ఆసుపత్రికి వచ్చిన వారికి ఈ కల్వర్టు రంధ్రం చూస్తే ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని పోవాల్సిందే. కల్వర్టు పై రంద్రం పడడంతో ప్రతిరోజు ఉదయం పాఠశాల పిల్లలు మూలమలుపు మల్లాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటుగా బి జే ఆర్ చౌరస్తా నుండి బస్టాండ్ కు వెళ్లే వాహనాలు ఆసుపత్రికి వచ్చే వాహనాలు కల్వర్టు దగ్గర ఆగడంతో ఎన్నో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రమాదపు అంచుల్లో ఉన్న కల్వర్టు రంధ్రాన్ని బాగు చేయించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి, యూదా పుణ్యక్షేత్రం మధ్య ఉన్న కల్వర్టు రంద్రాన్ని బాగు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్పత్రికి వచ్చే రోగుల బంధువులు అధికారులను వేడుకుంటున్నారు.

## బ్యాంకులను సందర్శించిన కలెక్టర్ ఎం. మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట
బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సిద్దిపేట పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట బ్రాంచ్ మరియు ఎస్బిఐ వ్యవసాయ మరియు వాణిజ్యశాఖ బ్రాంచ్ లను విజిట్ చేసి రైతు రుణమాఫీ మరియు పంట రుణాల రీ షెడ్యూల్ ను పరిశీలించారు. రోజుకు ఎంతమందికి పంట రుణాల రీషెడ్యూల్ చేస్తున్నారు మరియు పంట రుణ మాఫీలో ఎక్కడైనా సమస్య ఉందా.. ఉంటే ఎలా పరిష్కరిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేస్తున్నారా అని బ్యాంకర్లను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు పంట రుణాల రీ షెడ్యూల్ కోసం వచ్చిన రైతులతో మాట్లాడి రుణమాఫీ మరియు పంట రుణాల మంజూరు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఆర్థికంగా చేతనందించి వ్యవసాయ రంగంలో మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ కార్యక్రమం తీసుకువచ్చిందని, లక్ష రూపాయల లోపు విడుదలైన రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి ఈనెల నెలాఖరులోగా ఆయా రైతులకు కొత్త రుణాలను అందించాలని అన్నారు. అదేవిధంగా లక్షా లోపు పంట రుణం ఉండి మాఫీ కానీ రైతుల ఫిర్యాదుల స్వీకరించేందుకు ప్రతి బ్యాంకులో ఏర్పాటు చేసిన ఎంక్వైరీ సెంటర్లో అవసరమైతే అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ కార్యక్రమం తీసుకువచ్చిందని, లక్ష రూపాయల లోపు విడుదలైన రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి ఈనెల నెలాఖరులోగా ఆయా రైతులకు కొత్త రుణాలను అందించాలని అన్నారు. అదేవిధంగా లక్షా లోపు పంట రుణం ఉండి మాఫీ కానీ రైతుల ఫిర్యాదుల స్వీకరించేందుకు ప్రతి బ్యాంకులో ఏర్పాటు చేసిన ఎంక్వైరీ సెంటర్లో అవసరమైతే అదనంగా మరో కౌంటర్ ను ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని అన్నారు. ప్రతి బ్యాంకులో ప్రతిరోజు 100 రుణాల రెన్యువల్ చేయాలని ఎల్డీఎం హరిబాబును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వికాస్, మేనేజర్ సురేష్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ జయంత్, మేనేజర్ సుధీర్ ఆయా బ్యాంకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణ క్రీడలు - ఉత్సాహంగా ఆటలు ఆడిన విద్యార్థులు



అక్షరవిజేత,పాపన్నపేట
జింకొనిబాయితాండా ప్రాథమిక పాఠశాలలో శిక్షాసపథ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులు ఉత్సాహంగా తెలంగాణ క్రీడలు ఆటలు ఆడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సంగమేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులు తెలంగాణ ట్రెడిషన్ క్రీడలయినటువంటి తొక్కుడు బిళ్ళ, అష్టాచెమ్మా, తాడాట,కచ్చకాయ తదితర ఆటలను ఉల్లాసంగా ఆడారు. హెచ్ఎం సంగమేశ్వర్ మాట్లాడుతూ శిక్షాసపథ్ లో భాగంగా క్రీడలు,ఫిట్నెస్ ల ప్రాధాన్యతను విద్యార్థులుకు వివరిస్తూ, తెలంగాణ ట్రెడిషనల్ క్రీడలు, క్రీడాపోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఆటలు చాలా బాగా ఆడి తమ ప్రతిభను కనబర్చారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులలో దాగివున్న ప్రతిభను కూడ వెలికితీయవచ్చున్నారు.

## తెలంగాణ అభివృద్ధి టిఆర్ఎస్ తోనే సాధ్యం




అక్షర విజేత సిద్దిపేట
తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ వల్లే సాధ్యమని బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల అధ్యక్షులు నిమ్మ రజనీకాంత్ రెడ్డి, యాదగిరి అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని బుధవారం సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్ సభలో ఉంటే కొట్లాడి నిధులు తెచ్చేవారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో కనీసం తెలంగాణ పేరు ఎత్తకపోవడం బాధాకరమన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ నీలకంఠం



అక్షరవిజేత, పాపన్నపేట
పాపన్నపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు గాందారిపల్లి, యూసఫ్ పేట, ప్రాథమిక పాఠశాలలు యూసుఫ్ పేట, జయపురం పాఠశాలలను శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాపన్నపేట మండల ఎంఈఓ నీలకంఠం తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న టిఎల్ఎం మేలాలను సందర్శించారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం 25 జూలై 2024
హైదరాబాద్

## బెజ్జంకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్.

**-విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి.**

**-పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించాలి.**

**-గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలి.**

**-అధికారులు సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలి విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదు.**

**-పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి.**

**-ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు.**








అక్షర విజేత సిద్దిపేట

ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు.
సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.
విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.
గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు.గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు.ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు.సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఆగస్టు 15 తర్వాత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ మెడికల్ టెస్టు చేయించుకోవాలని తెలిపారు.
స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర కేంద్రస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా కృషిచేసి ఎంపికయ్యే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ శంకర్ రావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య, కనకయ్య, అంజయ్య, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ ప్రస్థానం గొప్పది

### మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి

### కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డీ

అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:

**కేటీఆర్** ఈ పేరు చెప్తే చాలు సామాన్యుడి నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు సుపరిచితులు.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో తనదైన ముద్రను వేసిన యువనేత యువతకు మార్గదర్శకుడు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అభినందించారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఆయనను హైదరాబాద్ లో ప్రత్యేకంగా కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు పూల బొకేతో ఆయనను గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..
ఒకవైపు పార్టీని నడిపించే బాధ్యత భుజాన వేసుకొని.. మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు గత ప్రభుత్వంలో తీసుకొని రావడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. తండ్రి కేసీఆర్ కు తగ్గ తనయుడు కేటీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విదేశాల నుంచి సొంత రాష్ట్రానికి వచ్చి అప్పటి నుంచి ఉద్యమకారుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా అహర్నిశలు రాష్ట్రం కోసం సేవలు అందించాలని గుర్తు చేశారు.
చాలా మంది కేటీఆర్ మంత్రిగా తెలంగాణకు చేసిన సేవను మాత్రం పొగడకుండా ఉండలేరని ఐటీ అంటే కేటీఆర్ అనేలా ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా మారిపోయారని గత సేవల జ్ఞాపకాలను ఆయన నెంబర్ వేసుకున్నారు. తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలుసుకొని శుభాకాంక్షలు చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో కేసీఆర్, కేటీఆర్ ఇద్దరిదీ విభిన్నశైలని వారి ఆలోచనా ధోరణి కూడా వేర్వేరుగా ఉంటుందని తెలంగాణ ఉద్యమ సమయంలో ఇద్దరూ ఒకటే లక్ష్యంగా ముందుకు సాగారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం, రాజకీయాల్లో ఎదురులేని పటిష్టత కోసం కేసీఆర్ పని చేశారని రాజకీయ శత్రువులను బలహీన పరుస్తూ.. పార్టీని తెలంగాణలో తిరుగులేని శక్తిగా మార్చారనీ అదే సమయంలో కేటీఆర్ మాత్రం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల కోసం, యువత ఉద్యోగ, వ్యాపార అవకాశాల కోసం ముందుకు సాగారని టిఆర్ఎస్ పాలన గురించి కొనియాడారు..



## క్రమశిక్షణ తో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది...

## కాంగ్రెస్ యువనేత రాకేష్ షెట్కార్..







అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:

విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది వేస్తుందని జహీరాబాద్ ఎంపీ తనయుడు రాకేష్ షెట్కార్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని సంస్కార్ విద్యాలయంలో రెండు సంవత్సరాల క్రితం ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన గోండ్లె పాండు తండ్రి కృష్ణ అనే విద్యార్థికి ఆర్థిక సాయం గా స్కూల్ ఫీజు తో పాటు విద్యను అభ్యసించడానికి కావలసిన పుస్తకాలను అందించాడు. పాండు కుటుంబానికి భవిష్యత్తులో నైతికంగా ఆర్థికంగా ఆదుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, జైపాల్ గౌడ్, మహేష్ గౌడ్ పాఠశాల కరస్పాండెంట్ సీతారామరావు దేశ్పాండే లు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుధాకర్ యాదవ్ నియామకం



అక్షర విజేత పటాన్చెరు

సంగారెడ్డి జిల్లా బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుధాకర్ యాదవ్ ను నియమిస్తున్నట్లు జాతీయ నాయకులు జాజుల శ్రీనీవాస్ గౌడ్ అన్నారు బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో జిల్లా అధ్యక్షుడు రవీందర్ , పాండు అధ్యక్షతన బీసీ కుల గణన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాజుల శ్రీనీవాస్ గౌడ్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీల కులగణలో ప్రతి ఒక్కరూ భాగ్యసములై కులగననకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అమీన్పూర్ మండలం నుంచి తరలి వెళ్లి వారికి మద్దతు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను నియమించినందుకు సంతోషంగా ఉందని బీసీ కులగణ లో తన వంతు సాయ సాకారులు అందిస్తానని తెలిపారు

## ఇస్సిపేట గ్రామంలో మిర్చి డూప్ ఫైటింగ్ చిత్రీకరణ

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన కొందరు యువకులు హీరో ప్రభాస్ నటించిన మిర్చి సినిమాలో పొలంలో జరిగే డూప్ ఫైటింగ్ సన్నివేశాన్ని అచ్చు గుద్దినట్లు చిత్రికరించారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడం..మొగుళ్లపల్లి మండలానికి చెందిన యువకులు కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ యువకులను అభినందిస్తున్నారు.




## ప్రజాపాలన సేవా కేంద్రాలు కనపడేలా బ్యానర్లు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశం.





అక్షర విజేత సిద్దిపేట
ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలు కనపడేలా బ్యానర్లు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సిద్దిపేట రూరల్ ఎంపీడీవోను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట రూరల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మతిగా సందర్శించి ప్రజా పాలన సేవ కేంద్రం విధులను తనిఖీ చేశారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల కరెక్షన్ ను ఆన్లైన్ చేస్తున్న విధానంను పరిశీలించారు. సిద్దిపేట రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రం బ్యానర్ లేకపోవడంతో ఎంపిడిఓ రాఘవేందర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసి ప్రజాపాలన సేవ కేంద్రం అని బ్యానర్ పెట్టకపోతే ప్రజలకు ఎలా తెలుస్తదని అసహనం వ్యక్తం చేసి వెంటనే బ్యానర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం దాదాపుగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి కరెక్షన్ ల దరఖాస్తులు వస్తున్నాయని స్వీకరించిన తర్వాత వెంటనే కన్స్యూమర్ నెంబర్ ను, విద్యుత్ యుఎస్ సి నెంబర్లను ఆన్లైన్ చేసి దరఖాస్తుదారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## నిశేధిత గంజాయి స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ. డివి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలాల్లో ప్రభుత్వ నిషేధిత గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ మండలం ఈస్గాంలో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈస్గాంలోని విలేజ్ నో 8 లో దాడులు నిర్వహించారు ఈ దాడుల లో గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ మండల్ ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి 200 గ్రాములు లభ్యమయ్యాయి సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి ఈస్గాం పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు వాటి విలువ రూ. 6000/- గా ఉంటుందని గంజాయి నీ మరియు నిందితున్ని ఈస్గాం పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలియజేశారు

## వనమహోత్సవ కార్యక్రమం,







అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల పాఠశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ సునీత, ఎంపీడీవో పావని, జిహెచ్ఎం (బాలుర) పాఠశాల నాగ రత్నమ్మ, జిహెచ్ఎం (బాలికల) మనోరంజని మొక్కలు నాటి నీరు పోశారు. మండల అధికారులు మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనగడ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అన్నారు. తదుపరి రూ,26 వెయిలతో వివిధ రకాల 100 మొక్కలు అందించిన మరికల్ మరియు నర్వ ప్రతిభ పాఠశాలల కరస్పాండెంట్ హన్మంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు రాజేష్, యువకమండలి అధ్యక్షులు రవికిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా,శిశు సంక్షేమ శాఖ ను ఆకస్మితంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట
జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆకస్మితంగా సిద్దిపేట పట్టణంలో మహిళా,శిశు సంక్షేమ శాఖ సంబంధించిన బాలసదానం చిల్డ్రన్ హోమ్ మరియు శిశు గృహ ప్రత్యేక దత్తత ఏజెన్సీ ని సందర్శించి బాలసదానంలో ఉంటున్నటువంటి పిల్లల వివవరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధించి పరిసరాల ప్రాంతాలు ఎలా ఉన్నాయి, పిల్లలకు సంబందించిన వంటగది మరియు పిల్లల డార్మెంటరీ మరియు టాయిలెట్స్ అన్ని పర్యవేక్షణ చేసి పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కాగలకుండా చూసుకోవాలని, పిల్లలకు సంబందించిన భోజనం సంబందించిన మెనూ మరియు వాటికి ఎంత ఖర్చు అవుతుంది పిల్లలకి ఒక్కకరికి ఎంత అమౌంట్ ఎక్కడినుంచి వస్తుంది అని వివరాలు అడగడం జరిగింది, ఈ వర్ష కాలం హోమ్ పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలి అని సంబంధిత హోమ్ సూపరిడెంట్ కు చెప్పడం జరిగింది. తరువాత శిశుగృహాను విక్షించగా శిశుగృహాలో పిల్లలు ఎంతమంది ఉన్నారు జిల్లానుంచి ఎంతమంది పిల్లలని దత్తతకు ఇచ్చారు అని పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిశు గృహాలో ఉన్న 4 నెలల పాప లాస్య ను ఎత్తుకొని సంతోషాన్ని పంచుకున్నారు ఇక్కడ ఉన్న పిల్లలకి మీరే ఆలనా, పాలనా, రక్షణతొ తల్లిలాగా ప్రేమతో చూసుకోవాలి అని అక్కడ ఉన్న ఆయలకు మరియు సిబ్బంది కి సూచించడం జరిగింది. శిశుగృహ లో పిల్లల టాయిలెట్స్ కు ఇబ్బది ఉంది అని సిబ్బంది అడగడంతొ తప్పకుండా మీకు తొందరలోనే టాయిలెట్స్ కట్టిస్తాను అని చెప్పడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సఖి కేంద్రాన్ని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. సఖి కేంద్రం నిర్వహించడానికి అవసరమైన నిధులు మరియు సిబ్బంది వివరాలని తెలుసుకొని సిబ్బంది బాధిత మహిళలకు అండగా ఉండేలా విధులు నిర్వహించాలని అన్నారు. ఏదైనా గృహహింసకు గురైన వారు సఖి కేంద్రాన్ని సంప్రదించిన వెంటనే స్పందించి వారి వద్దకు వెళ్లి వారిని సఖి కేంద్రానికి తీసుకువచ్చి అవసరమైన సహకారాలు అందించాలని అన్నారు. బాధితులకు మరియు బాధ్యులను పిలిపించి విడివిడిగా మరియు సంయుక్తంగా కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించాలని అవసరమైన వారికి లీగల్ సహకారం కూడా అందించాలని అన్నారు. బాధితులు ఐదు రోజులపాటు కేంద్రంలో ఉండడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని అన్నారు. కుటుంబ గొడవలు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు తదితర మహిళా సంబంధ సమస్యలు వీటి పైన సఖి కేంద్రానికి ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ ప్రతిమను ఆదేశించారు. పక్కనే గల భరోసా కేంద్రాన్ని సందర్శించి భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయని అడిగారు. 24 గంటలు మహిళలకు అందుబాటులో ఉండి. అవసరమైన మహిళలకు రక్షణ, న్యాయ సహాయం, కౌన్సిలింగ్ సేవలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అక్కడే నూతనంగా నిర్మిస్తున్న బాలరక్షా భవన్ ను పరిశీలించి మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తిచేసి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖకు అందించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి. బాలసదనం, సఖి కేంద్రం, భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 26న కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులకు నీటి విడుదల.

-నీటిని విడుదల చేయనున్న స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్ :నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగుంది వీరన్న మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి,మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న మాట్లాడుతూ కోయిల్ సాగర్ ఆయకట్టు రైతుల విజ్ఞప్తి మేరకు నారాయణపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మరియు దేవరకద్ర నియోజక వర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జులై 26 వ తేదీన శుక్రవారం ఉదయం 11-00 గం లకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయనున్నారని తెలియజేశారు. ప్రతిపక్షా నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల క్షేమం కోరే పార్టీ,రైతులను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు ప్రతిపక్ష నాయకులు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో పేట జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు గొల్ల కృష్ణయ్య , కాంగ్రెస్ నాయకులు పోలేమోని రామకృష్ణ,మరికల్ మండల ఓబీసీ సెల్ అద్యక్షులు పెంటమిది సత్యాన్న, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటేకొండా ఆంజనేయులు,జంగిడి శ్రీనివాసులు,పేరి రామకృష్ణ రెడ్డి,పెంటమిది రఘు,మేస్త్రి కుర్మన్న,మల్లారెడ్డి,మడ్డి రాజు,బోయ వెంకటేష్, బొంత రామకృష్ణ, మైబు తదితరులు పాల్గొన్నారు.

## హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ ఐ



అక్షర విజేత,కొండమల్లేపల్లి.
కొండమల్లెపల్లి పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మూర్తి హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు హిజ్రాలు రోడ్లపై మరియు ఫంక్షన్ హాల్ లో పెళ్లిలలో ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆ విధంగా ఎవరైనా చేస్తే మాకు వెంటనే తెలియజేయగలరని అన్నారు ఇదే చివరి హెచ్చరికని ఇకపై అలాగా చేసిన హిజ్రాలకు చట్టరీత చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు.

## పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్





అక్షరవిజేత, పాపన్నపేట
పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించి ఆసుపత్రిని తనిఖీ చేశారు. మలేరియా, డెంగ్యూ సర్వే, పరిసరాల పరిశుభ్రత, నీటి గుంతల్లో నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయటం, రక్తపూత, మలేరియా, డెంగ్యూ స్లైడ్స్ తీయటం తదితర విషయాలపై వైద్య సిబ్బందికి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్ పలు సూచనలు చేశారు. అనంతరం పిహెచ్ సి రికార్డులను తనిఖీ చేసి, ఆసుపత్రినంత కలియ తిరిగి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిప్రసాద్,

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం




అక్షరవిజేత, శ్రీశైలం,
శ్రీశైల ఆలయం లోక కల్యాణం కోసం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. సాక్షిగణపతిస్వామివారికిపంచామృతాలతోనూ,పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గందోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.

## 449 భూములను పరిశీలించిన ప్రజాసంఘాల నాయకులు




అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్ మండల కేంద్రంలోని ఆత్మకూరు వెళ్లే రోడ్డు పక్కన గల సర్వే నంబరు 449లో గల 155 ఎకరాల ప్రభుత్వ పట్టా భూములను ప్రజాసంఘాలు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి వెంకటరామరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ రైతులతో కలిసి పంట భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వము బలవంతంగా రైతులను లాక్కోవాలని చూసిందన్నారు. రైతులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఫలితంగా భూములను నిలుపుకోవడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గారు ఎన్నికల సందర్భంగా రైతులందరికీ తిరిగి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి భూములకు వెంటనే పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుల పైన ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు.కార్యక్రమంలో భూసాధన కమిటీ నాయకులు మల్లెష్,, సుదర్శన్,భీమరాజు, పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



అక్షర విజేత, గోపాలపురం
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో తలపెట్టిన దీక్షకు మద్దతుగా గోపాలపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు బుధవారం నాడు ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు.

# హక్కుల సాధనకై.. కలిసిమెలిసి నడుద్దాం..

**-షాద్ నగర్ మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ పిలుపు**

**-యూనియన్లకు అతీతంగా షాద్ నగర్ మీడియా కమిటీ**

**-కమిటీ గౌరవ అధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్ట్ కేపీ**

**-కమిటీ సమన్వయ అధ్యక్షులుగా ఎల్.మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కృష్ణ**

**-కమిటీ అధ్యక్షుడిగా సత్యనారాయణ..**
**-ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం ..**

**-షాద్ నగర్ నూతన కార్యవర్గం ఎన్నిక**

**-బొబ్బిలి ప్రవీణ్ రిసార్ట్ లో భారీగా మీడియా ప్రతినిధుల భవిష్యత్ కార్యక్రమం ..**
**-హాజరైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు..**



అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:
మనలో ఐక్యత లేకపోవడం వల్ల మన సమస్యలు సమస్యలుగానే మిగిలి ఉన్నాయి.. పరిష్కారానికి నోచుకోవడం లేదు.. అదే కలిసి నడుస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.. పంతాలు పట్టింపులు విడుద్దాం.. కలిసి మెలిసి ఐక్యతగా నడుద్దాం.. అని మెయిన్ స్ట్రీమ్ మీడియా షాద్ నగర్ అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీనియర్ పత్రికలు బొబ్బిలి ప్రవీణ్ రిసార్ట్ లో జరిగిన ప్రింట్ మీడియా మెయిన్ స్ట్రీమ్ కమిటీ నూతన కార్యవర్గాన్ని స్థానిక జర్నలిస్టులు ఎన్నుకున్నారు. మెయిన్ స్ట్రీమ్ అధ్యక్షుడిగా మిద్దెల సత్యనారాయణ గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ కెపి, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, సంఘం సమన్వయ అధ్యక్షులుగా మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కృష్ణ తదితర జర్నలిస్టులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కొందరు వ్యక్తులు పాత్రికేయులుగా ఏమాత్రం అర్హత లేకున్నా కొనసాగుతూ ఎక్కడపడితే అక్కడ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిని పూర్తిస్థాయిలో ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. నాయకులు, అధికారులు, ఉద్యోగులు.. ఇతర వర్గాలలో ఎవరినైనా నకిలీ పాత్రికేయులు ఇబ్బంది పడితే తమ దృష్టికి తేవాలని ఆయన స్పష్టం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. పాత్రికేయులలో ఐక్యంగా లేకపోవడం వల్ల గతంలో తాను ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందో, ఇతర పాత్రికేయులు ఎన్ని కష్టాలు పడ్డారో ఆయన వివరించారు. అలాంటి వ్యక్తులపై తీవ్రస్థాయిలో ఆయన విరుచుకుపడ్డారు. సీనియర్ పాత్రికేయుడు ఎల్. మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులు కేవలం పత్రికారంగం మీద ఆధారపడకుండా ఇతర పనులు చేయడం ద్వారా డబ్బులు సంపాదించుకోవాలని, అక్రమ సంపాదనకు అలవాటు పడవద్దని ఆయన హితవు పలికారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా నూతన కమిటీ చూడాలని సూచించారు. సమాజంలో పాత్రికేయుడికి గౌరవం లభించాలంటే మన నడవడిక ఎంతో ముఖ్యమని అలాంటి కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలని మోహన్ రెడ్డి సూచించారు. కమిటీ గౌరవాధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ..
గతం గతః ఇకపై జర్నలిస్టుల హక్కుల కోసం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎంతోమంది పాత్రికేయులపై అక్రమ కేసులు రౌడీషీట్లు నమోదు చేశారని, ఇకపై ఇలాంటి వాటికి స్వస్తి చెప్పి కుళ్ళు కుతంత్రాల నుండి బయటపడే విధంగా జర్నలిస్టులను కాపాడుకోవాలని కోరారు. జనరిషలు సంగటితంగా ఉంటే సమాజం బాగుపడుతుందని విడిపోతే చెడిపోతామని తెలిపారు. పాత్రికేయులపై దాడులు జరిగితే సహించబోమని అక్రమ కేసులకు భయపడమని ఇకపై కొత్త వాతావరణం ఈ నియోజకవర్గంలో పాత్రికేయుల ద్వారా నెలకొంటుందని అన్నారు. ఇంతటి సమస్య వచ్చినా కలిసి పరిష్కరించుకోవాలని తంతాలు పట్టింపులు విడనాడాలని సూచించారు. ఇకపై నియోజకవర్గంలో పాత్రికేయుల మధ్య ఉన్న వివాదాలు మరిచిపోవాలని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు రంగనాథ్ శరత్ సంజీవ్ కుమార్ మన్సూర్ అలీ ఖాన్ రాఘవేందర్ గౌడ్ శ్రీశైలం సరాపు రమేష్ తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన మిగతా పాత్రికేయ సోదరులు తమ అభిప్రాయాలను విలువైన సమాచారాన్ని కమిటీకి తెలియజేశారు.

**పదవికి న్యాయం చేస్తా : మిద్దెల సత్యనారాయణ**

తన పైన గౌరవంతో నమ్మకంతో ఇచ్చిన పనికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతి ఒక్కరితోనూ తప్పులు జరిగాయని, ఆ తప్పులను సవరించుకుంటూ ఇకనుంచి ఆదర్శవంతంగా మారాలని పిలుపునిచ్చారు. పాత్రికేయులు ఎవరు ఎలాంటి సమస్యల్లో ఉన్న ముందుకు నడిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

**ఐక్యమతమే మహాబలం – ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు**

ఐక్యమతమే మహాబలమని ముందుకు సాగాలని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సంఘం అధ్యక్షులు గౌరవ అధ్యక్షుడు ఎబిఎన్ చందు, భానుచందర్ గౌడ్, ఖాజాపాషా, ప్రధాన కార్యదర్శి నరసింహ, జాకీర్, బాల రాజేష్, శ్రీనివాస్, రాజేష్, సలీం, ఫయాజ్, రాకేష్, మాస్చెందర్, రజాక్ తదితరులు పేర్కొన్నారు.
గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకూడదని అందరూ కలిసికట్టుగా ఏకతాటిపైకి వచ్చినందుకు అభినందిస్తున్నామని తెలిపారు. ఇకపై తమ హక్కుల కోసం ముందుకు సాగాలని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సూచించారు. ఇన్నోదశబ్దాలుగా ఉన్న కళ ఇప్పుడు నెరవేరిందని అందరూ ఏకతాటిపైకి రావడం ఎంతో శ్రేయస్కరమని అన్నారు.

**షాద్ నగర్ నూతన కమిటీ..**

నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎండి ఖాజా పాషా కేపి, అధ్యక్షుడిగా మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం
ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
కార్యదర్శిగా ధన్నారం రమేష్, సహాయ కార్యదర్శులుగా అర్షద్, మోయిస్, కిరణ్, బూర్గుల ఫణీంద్ర, కమిటి ఉపాధ్యక్షులుగా భాస్కర్, నరేష్ , శివ, కోశాధికారిగా రాజశేఖర్ గౌడ్, ప్రచార కార్యదర్శులుగా ఆర్కే దిశ, నరేందర్, సురేష్, కమిటీ సభ్యులుగా నరసింహారెడ్డి, రామచంద్రయ్య, ధర్మపాల్,
అరుణ్ కుమార్, ఇలియాజ్,
బాలు, దర్శిణం శంకర్,
సమన్వయ కమిటీ అధ్యక్షులుగా ఎల్. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కృష్ణ, డిసిప్లిన్ కమిటీ సభ్యులుగా లక్కాకుల రమేష్, మన్సూర్ అలీ ఖాన్, రాఘవేందర్ గౌడ్, ఫిరోజ్, మసలియోద్దీన్, సలహాదారులుగా సంజయ్ కుమార్, శరత్ కుమార్, కస్తూరి రంగనాథ్, బొబ్బిలి ప్రవీణ్ ఎన్నికయ్యారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

**- కేటీఆర్ జన్మదిన సందర్భంగా మల్దకల్ లోని శ్రీ స్వయంభు లక్ష్మివెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న బాసు హనుమంతు నాయుడు**

**- గద్వాల నియోజకవర్గంలోనీ మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేసిన పార్టీ సీనియర్**





అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:
గద్వాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బాసు శ్యామల,బాసు హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి... నియోజకవర్గ పరిధిలోని గట్టు,మల్దకల్,ధరూర్ మండల కేంద్రంలో స్థానిక మండల నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేసి, కేక్ కట్ చేసి,సంబరాలను చేసుకున్నారు...అనంతరం,గద్వాల్ పట్టణంలోని,ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రోగులకు మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు చేతుల మీదుగా పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేసి,కేక్ కట్ చేశారు... అనంతరం హాస్పిటల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, బీరెల్లి బీచుపల్లి, నాగరాజు,తిరుమల్,ఆటో ముక్బాల్,బాసు గోపాల్,ఎల్లం దొడ్డి రాజు నాయుడు,మోనేష్, గార్లపాడు పరుషరామ్, గంగన్న,గోవిందు,మాచర్ల లోకేష్,బాసు బోజ్జయ్య, రాయాపురం వీరెష్,గట్టు టీఆర్ఎస్ వెంకటేష్,కంగారు తిమ్మప్ప,తిమ్మప్ప,తిప్పయ్య,శ్రీకాంత్,నాయుడు,ఆబ్బు,తిమ్మారెడ్డి,గోపి,రాజు గోపాల్, ఎస్ సి రాజు,దోర్నాల వీరేష్,కర్రెప్ప,వివిధ గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు..

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం 25 జూలై 2024
హైదరాబాద్

SUBSCRIBE ENABLE NOTIFICATION



## ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఇన్స్పెక్టర్ సతీష్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
దొంగతనాల నియంత్రణకు అసిఫాబాద్ మండల కేంద్రంలోని వ్యాపార సంస్థల పెట్రోల్ బంక్ గోల్డ్ షాప్స్ వైన్ షాప్స్ నిర్వాహకులు తమ సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ సతీష్ అన్నారు బుధవారం ఉదయం 10 గంటలకు పోలీస్టేషన్ లో వ్యాపార సంస్థల నిర్వాహకులతో సీసీ కెమెరాలపై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చున్నారు ఏదైనా సంఘటనలు జరిగితే నేరస్తులను తేలికగా గుర్తుపట్టవచ్చున్నారు జ్యూయలరీ షాప్స్, కిరాణ దుకాణం ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు దీని వల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునన్నారు ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతి సీసీ కెమెరాలను పరిశీలిస్తూ ఉండాలని పని చేయని సీసీ కెమెరాలను వెంటనే రిపేరు చేయించాలని తెలిపారు

## పతి ఒక్కరూ మొక్కలు నాటాలి తెలుగుదేశం నేత దొరజి చౌదరి



అక్షర విజేత, గోపాలపురం
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అని దుద్దుకూరు తెలుగుదేశం నేత ముళ్ళపూడి దొరజి చౌదరి అన్నారు. దుద్దుకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా స్థానిక చెరువు వద్ద మొక్కలను సర్పంచ్ బొంత నాగమణి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, కే రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు, కార్యదర్శి బిఎస్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మహత్య యత్నానికి పాల్పడిన మహిళను కాపాడిన ఇటిక్యాల పోలీసులు అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని బీచుపల్లి పుష్కర ఘాట్ దగ్గర కుటుంబ కలహాలతో నదిలో దూకి చనిపోయేందుకు యత్నించిన మహిళను ఇటిక్యాల పోలీసులు రక్షించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలము చెన్నారం గ్రామానికి చెందిన భవాని మహిళ వయసు ( 26 )సంవత్సరాలు కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఇటిక్యాల మండలంలోని బీచూపల్లి పుష్కర ఘాట్ దగ్గర నదిలో దూకేందుకు ప్రయత్నించగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ఇటిక్యాల బ్లూ కోర్ట్స్ సిబ్బంది శ్రీనివాస్, వరద రాజులు ఆమెను గుర్తించి నదిలోకి వెళ్లకుండా అడ్డుకొని రక్షించారు. ఎర్రవల్లి లోని పోలీస్ ఔట్ పోస్టు నందు కౌన్సిలింగ్ చేసిన అనంతరం కుటుంబ సభ్యులను పిలిపించి వారికి అప్పగించారు.తక్షణమే బ్లూ కోల్ట్స్ సిబ్బంది స్పందించి మహిళ ప్రాణాలను కాపాడటం పట్ల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అభినందించారు.

# రైల్వే,నీటి ప్రాజెక్టులు, రోడ్లకు నిధులు కేటాయించాలి

### ఉమ్మడి మెదక్ జిల్లాకు కేంద్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం

### ఇది కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్

### కె.రాజయ్య సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుల





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి, ఉమ్మడి మెదక్ జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగిందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.రాజయ్య అన్నారు.బుధవారం బొల్లారంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మంత్రులు, బిజెపి ఎంపీలు అందరూ నిధులు తేవడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, ఈ బడ్జెట్లో కార్మికుల గురించి ఏమాత్రం పట్టించుకోలేదని, కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం వహించారని, వెంటనే బడ్జెట్ ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి వాళ్లు మాటలు చెప్తారు తప్ప ఆచరణ ఉండదని మరోసారి రుజువైందని అన్నారు. అభివృద్ధి అంటె అసలే వారికి ఇష్టం ఉండదని ఆయన దుయ్యబట్టారు. బిజెపి వాళ్లకు ఘర్షణలు చేయడం తప్ప పరిపాలించడం తెలివదని హేళన చేశారు. ప్రజలను చీల్చడం, ప్రజలకు సంబంధం లేని వాటిపైన ఘర్షణ పడటం అలవాటు తప్ప ఉమ్మడి మెదక్ జిల్లాకు నిధులు తేవడం కానీ అభివృద్ధి పట్లగాని చిత్తశుద్ధి లేదని అన్నారు. మెదక్ ఎంపీ కూడా ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాకు న్యాయం చేయాలని, నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వెనుకబడిన జిల్లాగా ఉన్న విషయం మనందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రత్యేకంగా రైల్వే విషయంలో తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు. రైల్వే లైన్లకు కేంద్ర ప్రభుత్వము నిధులు కేటాయించి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిద్దిపేట నుండి కరీంనగర్ వరకు అలాగే రామచంద్రపురం నుండి సంగారెడ్డి, జోగిపేట, మెదక్ మీదుగా రైల్వే లైను గతంలో ప్రతిపాదన ఉందని దానిని పూర్తిగా తుంగలో తొక్కారని అన్నారు. అలాగే జహీరాబాద్ నుండి నారాయణఖేడ్ మీదుగా రైల్వే లైను ప్రతిపాదన గతంలో ఉందని దాన్ని ఉసెత్తలేదని అన్నారు. అలాగే మెట్రో లైన్, ఎంఎంటీఎస్ ల గురించి గానీ రైల్వే ప్రతిపాదన ఏ మాత్రం లేదని అన్నారు. ఆసియా ఖండంలోనే పారిశ్రామికంగా ప్రాంతం సంగారెడ్డి జిల్లా అని, కాబట్టి ఉమ్మడి జిల్లాలో రైల్వే అవసరం ఉందని ఆయన అన్నారు. రైల్వే పట్ల కేంద్ర ప్రభుత్వం ఎందుకు వివక్షత వహిస్తుందని, మెదక్ ఎంపీ నోరు తెరవాలని నిధులు సాధించాలని ఆయన సూచించారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సిద్దిపేట, మెదక్, జోగిపేట, నారాయణఖేడ్ ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి కేంద్ర బడ్జెట్లో ఉమ్మడి మెదక్ జిల్లా కోసం ఆలోచించలేదని ఆయన అన్నారు. అలాగే ప్రాజెక్టుల గురించి కూడా నిధులు ఏమాత్రం కేటాయించలేదని, రోడ్ల కు నిధులు కేటాయించాలని అన్నారు. రైల్వే నీటి ప్రాజెక్టులు జాతీయ రహదారులకు ఉమ్మడి జిల్లాలో నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. ఈ మూడు ఉంటేనే అభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. అంతే కాకుండా కార్మికుల సమస్యల గురించి ఏమాత్రం ప్రస్తవన లేదని, నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. కనీస వేతనం ఊసే లేదని, కార్మికుల లేబర్ కోడ్ లను రద్దు గురించి ప్రస్తావనలేదని అన్నారు. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని గత అనేక రోజుల నుంచి ఉద్యమాలు జరుగుతున్న మోడీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అనేక రంగాల కార్మికులు కనీస వేతనం కోసమై పోరాడుతున్నారని, కనీస వేతనాలు గానీ ఉద్యోగ భద్రత గాని పర్మనెంట్ గురించి గానీ ఏమాత్రం బడ్జెట్లో చర్చ లేదని ఆయన దుయ్యబట్టారు. ఉన్న ఉద్యోగాలు పోతున్న తరుణంలో కొత్త ఉద్యోగాలు కల్పన గురించి చర్చ లేదని, భవిష్యత్తు ప్రణాళిక లేదని అన్నారు.ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, కార్మికులకు, ప్రజలకు వ్యతిరేకం ఉందని ఆయన అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు శూన్యా హస్తం ఇచ్చారని, బడ్జెట్లో ఉమ్మడి మెదక్ జిల్లాకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలు,రైతు రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేకనే కేంద్ర బడ్జెట్ పై విమర్శలు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.





అక్షర విజేత: చిగురుమామిడి
బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు మొండి చెయ్యి చూపారని రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సమంజసం కాదని, గత బిఆర్ఎస్ కెసిఆర్ కేంద్రం ఏమిచ్చిందని వ్యాఖ్యానించినట్టుగానే నేడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారనీ, కేంద్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.బుధవారం బిజెపి చిగురుమామిడి మండల కార్యవర్గ సమావేశం మండల అద్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ముదిమాణిక్యం లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు. బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయించిన పద్దులతో దేశ ముఖచిత్రం మరింతగా మారిపోయి, ప్రపంచంలోనే బలమైన 3వ ఆర్థిక దేశంగా అవతరించే అవకాశం ఉందన్నారు. దీన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అందుకే బడ్జెట్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫి అంశాలను పక్కదారి పట్టించడానికి బడ్జెట్ పై పనికిమాలిన ఆరోపణలు చేస్తుందన్నారు. బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయించిన పద్దులతో తెలంగాణకు మేలు జరిగే అవకాశం ఉన్న రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర రాజధాని చుట్టూ ఆర్.ఆర్.ఆర్ నిర్మాణానికి వేలకోట్ల రూపాయలు , విలువైన కంటోన్మెంట్ భూముల అప్పగింత, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం వెచ్చిస్తున్న కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు అందిస్తు సహకారం అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత లేదన్నారు.నేడు తన స్వార్ధ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందాన్నరు నాడు కెసిఆర్ అవలంబించిన విధానాలను నేడు రేవంత్ రెడ్డి అవలంబిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వంను బద్నాం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తే గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, బీజేపీ నాయకులు అచ్చ రవీందర్,ముంజ చంద్రయ్య , గర్దాస్ సతీష్ ,కంది శంకర్,గునుకుల మధుసూదన్ రెడ్డి,కాశవేని రమేష్ ,రఘు,ముత్తయ్య, పోచయ్య ,సంపత్, పడాల శ్రీనివాస్,బీమార లక్ష్మణ్, కొంకటి లక్ష్మణ్, మదుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు.



అక్షర విజేత: చిగురుమామిడి

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రోల్ ఆఫ్ యూత్ ఇన్ బిల్డింగ్ ఏ స్మార్ట్ ఇండియా అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోటీల్లో గెలుపొందిన సీనియర్స్ విభాగంలో ఫస్ట్ కొండబత్తిని సమన్విత, సెకండ్ సాత్విక, థర్డ్ జశ్వద.జూనియర్ విభాగంలో ఫస్ట్ కొండబత్తిని సాక్షిత సెకండ్ యామిని, థర్డ్ సాహిత్య గెలుపొందారు.వారికి గోల్డ్, సిల్వర్, బ్రాంగ్ మెడల్స్ తో పాటు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు,ఉపాధ్యాయులు, టాటా బిల్డింగ్ ఇండియా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## విధేయతకు దక్కిన అరుదైన గౌరవం

### -చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కాంతాల సతీష్ రెడ్డి



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

విధేయతతో ఆయనకు అరుదైన గౌరవం దక్కింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన కాంతాల సతీష్ రెడ్డి ఓపిక ఉన్నంతవరకు కాదు..ఊపిరి ఉన్నంత వరకు నిత్యం గండ్ర సత్యన్నతోనే తన ప్రయాణం అంటూ..గత 10 సంవత్సరముల నుండి గండ్ర సత్యన్న అడుగుజాడల్లో నడుస్తూ..విధేయతకు మారుపేరుగా నిలిచారు. కష్టపడే తత్వాన్ని అలవర్చుకున్న కాంతాల సతీష్ రెడ్డి సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనను చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ..గండ్ర సత్యన్న చేస్తున్న ప్రజా పోరాటంలో తనను భాగస్వామిని చేసి, ప్రజలలో నాయకుడిగా గుర్తింపు తెచ్చిన గండ్ర సత్యన్న 2024లో ఎమ్మెల్యేగా గెలవడానికి తన వంతు పాత్ర పోషించానని, నా సేవలను గుర్తించిన సత్యన్న, కాంగ్రెస్ అధిష్టానానికి కాంతాల సతీష్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## కొండపోచమ్మ సాగర్ కు వ్యతిరేకంగ నర్సాపూర్ రైతులు చేస్తున్న ధర్నాకు బిఎస్పి మద్దతు

**13 వ రోజుకి చేరిన నర్సాపూర్ మండల రైతుల రిలే నిరాహార దీక్షలు**

**బిఎస్పీ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ళ జనార్దన్ గౌడ్ మద్దతు**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

నర్సాపూర్ లొ గత 13 రోజుల నుండి నిరసనలు తెలుపుతున్న రైతులకు బిఎస్పి పార్టీ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ళ జనార్దన్ గౌడ్ పాల్గొన్నాని మద్దతు పలికారు. ఈ సందర్బంగా బుధవారం నాడు నర్సాపూర్ లొ కొండ పోచమ్మ కాలువకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 13 రోజుల నుండి నిరసనలు తెలువుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. కొండపోచమ్మ సాగర్ వల్ల నర్సాపూర్ మండల ప్రజలు అనేక ఎకరాలు భూములను కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం విడ్డురంగా ఉందని విమర్శించారు. రైతులను ఆదుకొని వెంటనె వారికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద ఒకవేళ భూములు తీసుకుంటే భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆగస్టు 2 న జోగుళాంబ ఆలయానికి మంత్రి కొండా సురేఖ రాక

**ఏఐసీసి కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన ఆలయ ఇఓ,అర్చకులు**



అక్షర విజేత అలంపూర్

ఆషాడమాసం చివరి శుక్రవారం ఆగస్టు రెండవ తేదీన జోగులాంబ అమ్మవారి ఆలయంలో జరిగే శాకంబరీ, ఆరుద్రోత్సవ కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ బుధవారం ఏఐసీసీ కార్యదర్శి ఎస్ ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని మంత్రి నివాస గృహంలో జోగులాంబ ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ అర్చకులు మంత్రి కొండా సురేఖను కలసి ఆహ్వానించారు. ప్రతీ ఏటా జోగుళాంబ ఆలయంలో ఆషాడ మాసం చివరి శుక్రవారం వివిధ రకాల కూరగాయలతో అమ్మావారిని అలంకరణ చేయడం ఆనవాయితీ అన్నారు. అలాగే ఆరుద్రోత్సవంలో బాగంగా స్వామి వారికి అన్నాభిషేకం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలోని యాదాద్రి వేములవాడ కొండగట్టు భద్రాద్రి తరహాలో ఏకైక శక్తిపీఠమైన అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల అభివృద్ధికి దేవదాయశాఖ పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరుతూ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో జోగులాంబ శక్తిపీఠం ఏకైక శక్తిపీఠం అన్నారు. ఇలాంటి శక్తిపీఠం ను గత ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో జోగులాంబ ఆలయానికి ఆలయ అభివృద్ధికి తగు ప్రణాళికలు రూపొందించాలని నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జోగులాంబ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించాలి

### సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల ఆవరణ రిజిస్టర్లు తరగతి గదులు వంటశాల మూత్రశాలలను పరిశీలించారు ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు విద్యుత్ మూత్రశాలలతో పాటు కనీస మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు ఉపాధ్యాయులు నిధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు పాఠశాలలో ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాల భవనానికి అవసరమైన మరమ్మత్తులు చేయాలని కాగజ్ నగర్ ఎ. ఈ. ను ఆదేశించారు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది హాజరు ఇతరత్రా అంశాలపై ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్.విజయ్ భాస్కర్.



అక్షర విజేత సిద్దిపేట

అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బుధవారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్. విజయభాస్కర్, బుధవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

## చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు









అక్షర విజేత: చిగురుమామిడి

చిగురుమామిడి మండల కేంద్రం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,హుస్నాబాద్ నియోజవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీజేపీ నాయకులు కార్యకర్తలు బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్థానిక పాఠశాలలో పిల్లలకు పలకలు పెన్నులు పంపిణీ చేశారు ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్స్ కి బ్రెడ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్,హరీష్, డా.శ్రీనివాస్,అనిల్ రాజేందర్,రాకేష్,ప్రశాంత్,రజినీకాంత్,వర ప్రసాద్,కళ్యాణ్,ఉదయ్,ప్రతినవ్,రాజేష్,ఈశ్వర్,బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారుచిగురుమామిడి మండల కేంద్రం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,హుస్నాబాద్ నియోజవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీజేపీ నాయకులు కార్యకర్తలు బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్థానిక పాఠశాలలో పిల్లలకు పలకలు పెన్నులు పంపిణీ చేశారు ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్స్ కి బ్రెడ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్,హరీష్, డా.శ్రీనివాస్,అనిల్ రాజేందర్,రాకేష్,ప్రశాంత్,రజినీకాంత్,వర ప్రసాద్,కళ్యాణ్,ఉదయ్,ప్రతినవ్,రాజేష్,ఈశ్వర్,బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం 25 జూలై 2024
హైదరాబాద్

## రైతు బాంధవుడికి పాలాభిషేకం ...
## -ఎలిగండ్ల గ్రామ రైతుల ఆనందం.



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ:

మరికల్ : బురదలోంచి బువ్వను తీయడానికి ఆలీ తాలీని తాకట్టు పెట్టినం కళ్ళనీళ్లతోటి కరిగేట్లు చేసాం అయినా పంటకు సరైన ధర లేదు బ్యాంకులో తెచ్చిన అప్పు అలాగే ఉన్నది అని బాధపడుతున్న తరుణంలో పురుగుల మందే మాకు పెరుగన్నమా అని రైతులు అనుకుంటున్నా తరుణంలో ఏకకాలంలో,రెండు లక్షల రుణమాఫీ చేసినందున మన ముఖ్యమంత్రి రైతుపక్షపాతి రైతు బాధ తెలిసిన రేవంతుడు నిలబెట్టుకునే హనుమంతుడు వరంగల్ డిక్లరేషన్ లో మాట ఇచ్చినాడు నేడు చేసి చూపించినాడు 6 గ్యారంటీలలో భాగంగా ఒక్కో హామీ నెరవేస్తూ వస్తున్నందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నారాయణపేట శాసనసభ్యురాలు చిట్టెం పర్ణికమ్మ ,మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఎలిగండ్ల గ్రామంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు హనుమంతు, గ్రామ మాజీఉప సర్పంచ్ ఆనంద్ కుమార్, చాకలి చిన్న బాలు, ఎలిగండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నబి సబ్, ప్రభాకర్ రెడ్డి, ఎల్లా గౌడ్, భీమేష్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, చాకలి చెన్నప్ప, ఎండి.రజాక్ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మరికల్ బోనాల ఉత్సవాలు...
## -పెద్ద ఎత్తున పాల్గొన్నా మరికల్ పట్టణ ప్రజలు...







అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :

మరికల్ :తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటే ప్రధాన పండుగల్లో ఒక్కటైనా బోనాల ఉత్సవాలు మంగళవారం నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో చాలా ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు బొంత చంద్రప్ప జయమ్మ దంపతుల ఇంటి నుండి ఫలహార బండి ఉత్సవాలు మరికల్ పట్టణ ప్రధాన వీధుల గుండా బయలుదేరి భక్తిశ్రద్ధలతో అమ్మవారి నైవేద్యం అర్పించారు. ఈ విషయమై బొంత చంద్రప్ప కుమారులు బొంత వెంకటేష్, సతీష్, రఘు, కృష్ణలు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఫలహార బండి ఉత్సవాలు తమ ఇంటి నుండి భక్తిశ్రద్ధలతో అమ్మవారి నైవేద్యం అర్పించారు. ఈ విషయమై బొంత చంద్రప్ప కుమారులు బొంత వెంకటేష్, సతీష్, రఘు, కృష్ణలు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఫలహార బండి ఉత్సవాలు తమ ఇంటి నుండి బయలుదేరడం ఆనవాయితీగా వస్తూ ఉన్నదని, ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో అమ్మవారి ఆశీర్వాదంతో ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆ అమ్మవారి ఆశీస్సులు, ముఖ్యంగా మరికల్ మండల ప్రజలపై, తెలంగాణ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సంతోషంగా ఉండే విధంగా దీవించాలని వారు కోరారు. అదేవిధంగా అమ్మవారిని భాజా భజంత్రీలతో, నృత్య కళాకారులతో, భక్తిశ్రద్ధలతో పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా తీసుకొని వెళ్లడం జరిగింది. పోతురాజుల విన్యాసాలు ప్రజలను, చిన్నారులను చక్కగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకుల గ్రామ పెద్దలు, మరకల్ ఎస్సై మురళి, తదితరులు పాల్గొనగా వారికి బొంత సతీష్ కుటుంబ సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందించారు.

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంచి రైతులను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్





అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టి.జి. ఆయిల్ ఫెడ్, ఆయిల్ ఫామ్ నర్సరీ, ఆయిల్ ఫాంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలోని ఆయిల్ ఫాం మొక్కలను పరిశీలిస్తూ మొక్కల సేకరణ, వాటిని నాటడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి పారుదలతో పాటు సాగుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాకు టార్గెట్ 2 లక్షలు మొక్కలు అవసరమని, సంవత్సరం నుండి రెండున్నర సంవత్సరాల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇంత వరకు 36,000 మొక్కలు రైతులకు పంపిణి చేశామని ఇంకను 63,000 మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. అలాగే నర్సరీలోని కల్లింగ్ మొక్కల వివరాలు సాగులో తీసుకుంటున్న జాగ్రత్తలు, మెళకువలు, ఎరువుల యాజమాన్యం, మొక్కల సంరక్షణ, కలుపు నివారణ, నీటి వసతి, ఇతర అంశాల గురించి కలెక్టర్ కు తెలియజేశారు. ఆయిల్ పామ్ తోపాటు వివిధ రకాలకు చెందిన అంతర పంటలను కూడా సాగుచేసి దీని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఇస్తుందన్నారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తుందన్నారు.రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. స్వల్ప పెట్టుబడితో అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ ఫాం సాగు విషయంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యల గురించి గ్రామాల్లో ప్రతి రైతుకూ అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కొండపేట గ్రామంలో ఒక రైతు యొక్క ఆయిల్ ఫాం తోటను సందర్శించారు. ఆయిల్ ఫామ్ తోట సాగు పద్ధతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, ఆ రైతుతో సాగు, డ్రిప్ ఇరిగేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిమ్మాపూర్ లోని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా అయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మరో ఆయిల్ పాం తోటను సందర్శించి, అక్కడ ఓ మొక్కను నాటారు. “ఆయిల్ పాం సాగుతో రైతుల ఆర్థికస్థితిలో పురోగతి వస్తుందని తెలిపారు. మునగాల గ్రామ శివారులోని మూడు సంవత్సరాల ఆయిల్ పాం తోటను, షాబాద్ గ్రామంలో ఉన్న నాలుగు సంవత్సరాల ఆయిల్ ఫామ్ తోటను కలెక్టర్ పరిశీలించారు. తోటలోని గెలల సేకరణ, హార్వెస్టింగ్ విధానాలను పరిశీలించి రైతులకు ఆయిల్ పాం సాగుపై మరింత అవగాహన కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన వన శాఖ అధికారి అక్బర్ అలీ, నర్సరీ ఇంచార్జ్ చంద్ర శేఖర్ , అన్ని మండలాల ఉద్యాన వన శాఖ అధికారులు, టి.జి ఫెడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఇందూర్ జిల్లాకి మినీ స్టేడియంను కేటాయించండి
## ... శాసనసభ మీడియా పాయింట్ వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఒక వైపు కేంద్రప్రభుత్వం ఖేలో ఇండియా ను ప్రతిష్ఠాత్మనంగా తీసుకొని దేశం లోని యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహిస్తూ ఫిట్ ఇండియా ను సాధించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న క్రమంలో మన తెలంగాణ రాష్ట్రము వెనకబడి ఉందని తెలంగాణ రాష్ట్ర క్రీడారంగంతో పాటు వివిధ జిల్లాల పరిస్థితి కూడా అగమ్యగొచరంగా ఉందని క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం, ప్రాద్భాలం కరువైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం తెలంగాణ శాసనసభ మీడియా పాయింట్ వద్ద ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో క్రీడా రంగభివృద్ధి పూర్తిగా నిర్లక్షనికి గురైందని ఇప్పటివరకు చుస్తే తెలంగాణాలో కేవలం ఐదుగురు మాత్రమే రెగ్యులర్ కోచ్ లు మాత్రమే పనిచేస్తున్నారని సుమారు వంద మంది కాంట్రాక్టు లేదా



అవుట్ సోర్సింగ్ పద్దతి పై పని చేస్తున్నారని అన్నారు.

మన ఇందూర్ జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ అవార్డులతో పాటు అర్జున అవార్డులు, బంగారు పథకాలు అందుకున్న నీకత్ జారీన్, హుసముద్దీమ్ మహ్మద్, ఎండల సౌందర్య,కె ఆనంద్ వంటి అనేక క్రీడాకారులు అంధించినటువంటి ఇందూరు జిల్లా నిరాదరణకు గురి అయిందని కాబట్టి ఇందూరు నగరంలోని 6 ఎకరాల పైచిలుకు విస్తీర్ణం లో ఉన్నటువంటి పాత కలెక్టరేట్ స్థలము అనుకోని ఉన్న గ్రౌండ్ ను మినీ స్టేడియం గా నిర్మించాలి అలాగేపాత ఇరిగేషన్ భవనం యొక్క 2 ఎకరాల స్థలంలో ఇన్డోర్ స్టేడియం నిర్మించాలని అదేవిదంగా 30 సంవత్సరాల క్రితం 15 ఎకరాలలో ఏర్పాటు చేసిన రాజారామ్ స్టేడియం లో ఇప్పుడివరకు ఎటువంటి సౌకర్యాలు లేక నిరాదరణకు గురి అయినటువంటి రాజారామ్ స్టేడియం ను వెంటనే పూర్తిస్థాయి క్రికెట్ స్టేడియం గా అభివృద్ధి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేసిన జీలుగుమిల్లి బిజెపి నాయకులు.



అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మేడిపల్లి,అల్లూరినగర్ గ్రామాలలో కొన్నిరోజుల క్రితం పెదవాగు ప్రాజెక్టు తెగి వరద ప్రవాహానికి ఇల్లు,సర్వస్వం కోల్పోయిన బాధితులకు జీలుగుమిల్లి మండల బిజెపి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు,ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు కు వచ్చిన భారీ వరద నీటి ధాటికి ప్రాజెక్టు కట్టతెగి వరద నీరంతా ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మేడిపల్లి, అల్లూరి నగర్ గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఇల్లు,సామాగ్రి అంతా పూర్తిగా నష్టపోయారు.వారికి తమవంతు సాయంగా ఈరోజు జీలుగుమిల్లి ప్రధాన కార్యదర్శి చాట్రాది ప్రసాద్, అధ్యక్షులు కేఎల్ ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి రాపాక గోపాల్ రావు సోషల్ మీడియా కన్వీనర్ కే మురళి,జి రాము జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులు కొప్పాక శ్రీనివాస్, ఎస్ఎస్ఆర్ సూర్య రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిఆధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.తదితరులు పాల్గొన్నారు.అలాగే కుకునూరు మండల అధ్యక్షులు లక్ష్మణ చారి కూడా పాల్గొన్నారు

## చెంగల్ గ్రామానికి చెందిన పి. సాయన్న ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని చెంగల్ గ్రామానికి చెందిన పి. సాయన్నకు చికిత్స నిమిత్తం 80 వేల రూపాయల ఎల్.ఓ.సి.ని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి తీస కెళ్ళి ఎల్.ఓ.సి మంజూరు చేయించి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు భీంగల్, గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎల్.ఓ.సి.ని అందజేశారు. చంగల్ గ్రామానికి చెందిన అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో ఉన్న పి. సాయన్న కుటుంబ సభ్యులకు ఎల్. ఓ.సి.ని అందించడం పట్ల సీ.ఎం. రేవంత్ రెడ్డికి, మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీంగల్, చెంగల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## హెడ్ కానిస్టేబుల్ ఈ. బాలరాజ్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీసు ఉన్నతాధికారులు



అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )

ఈ. బాలరాజ్, హెడ్ కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ మర్కుక్ పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ హెచ్చరించారు.కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

## ఎమ్మెల్యే నిధులతో మాచారం గ్రామానికి ఎల్ఈడి లైట్లు మంజూరు



అక్షర విజేత:అచ్చంపేట

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ నిధులతో 31 ఎల్ఈడి లైట్లు మంజూరు కావడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య తెలిపారు. వీటిని అన్నిటిని గ్రామంలో మెయిన్ రోడ్డు వెంబడి వేయించడం జరిగిందని ఈ లైట్లు కేటాయించి నందుకు మాచారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంత బాలకిష్టయ్య,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జక్క రామాంజనేయులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య,కృష్ణయ్య,ఎడెల్లి సైదులు,రాజయ్య,రామకృష్ణ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో ఘనంగా కేటీఆర్ జన్మదినం.

**-కేక్ కట్ చేసిన రాముడన్న సైన్యం.**

**-సంకాపురం రాముడు (ఈ ఎక్స్, సింగిల్ విండో చైర్మన్) ఆదేశాలతో సంబరాలు జరుపుకున్న బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు.**



అక్షర విజేత అయిజ:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరగని పోరాటం చేసి, రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేకతను సాధించుకున్న ఉద్యమ నేత, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు - అయిజ మండలం.

# ఆగని గుట్కా దందా

**. . . జోరుగా అక్రమ రవాణా**

**. . . గుట్కాకు బానిసవుతున్న యువత**

**. . . పట్టించుకోని టాస్క్ ఫోర్స్, పోలీసు,ఫుడ్ సేఫ్టీ అధికారులు**





అక్షర విజేత, నిజామాబాద్

ప్రతినిధి : ప్రభుత్వం నిషేదించిన గుట్కా దందా నిరాటకంగా సాగుతుంది. పోలీసులు, టాస్క్ ఫోర్స్, ఇంటెలిజెన్స్ కష్టపడి పని చేస్తున్నామని చెప్పుకుంటున్న క్షేత్రస్థాయిలో మాత్రం గుట్కా రవాణా ఆగడం లేదు. పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక నుంచి గుట్కా తరలివస్తుంది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఉన్న అంతర్ రాష్ట్ర సరిహద్దుల మీదుగానే గుట్కా తరలివస్తుంది. పోలీసులకు దొరుకుతుంది పది శాతమే అన్న ఆరోపణలున్నాయి. ఎందుకంటే ప్రతి వీధిలో, ప్రతి గల్లిలో ఉన్న కిరాణం మొదలుకుని పాన్ డబ్బాల్లో నిషేదిత గుట్కా దొరుకుతుంది. గుట్కాలో ఉన్న మజాకు అలవాటుపడ్డ యువత మొదలుకుని పెద్దల వరకు గుట్కా లేనిదే గడవలేని పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు రూపాయికి దొరికిన నిషేదం కారణంగా రూ.5 మొదలుకుని ఎక్కువ ధరకు దొరుకుతుంది. గుట్కాను నిషేదించడంతో కొన్ని ప్యాక్ లలో గుట్కాకు సంబంధించిన పోకలు, మరో ప్యాకెట్ లో తంబాకు అమ్ముతున్నారు. రెండింటిని కలిపి తింటున్నారు. మరికొన్ని చోట్ల నేరుగానే గుట్కానే విక్రయిస్తున్నారు.

**. . . గల్లీ గల్లీల్లో గుట్కా విక్రయాలు**

గుట్కా అమ్మకాలను పెద్దల చేతిలో మొదలుకుని చిరు వ్యాపారుల వరకు నిరాటంకంగా సాగిస్తున్నారు. శివారు ప్రాంతాల్లోని గోదాముల్లో డంప్ లు చేసి విక్రయిస్తున్నారు. అక్కడి నుంచి రిటైల్ గా తీసుకువచ్చి వ్యాపారులు వాటిని విక్రయించడం విశేషం. గుట్కా విక్రయాలు దుకాణాల్లో, పాన్ డబ్బాల్లో జరుగుతున్నా అక్కడ దాడులు జరుగవు. ఎంతసేపు పెద్ద పెద్ద సంచుల్లో పెద్ద మొత్తంలో గుట్కా విక్రయిస్తున్న వారిపైనే కేసులు నమోదువుతుండడంతో గుట్కా అమ్మకాలు బంద్ అయితలేవు. గుట్కా అమ్మకాల విషయంలో పోలీసులు పెద్దగా పట్టించుకోకపోవడానికి కారణం వ్యాపారుల నుంచి అందే అమ్యామ్యాలే కారణమనే ఆరోపణలున్నాయి. ఎందుకంటే ప్రతి దుకాణంలో వయస్సుకు సంబంధం లేకుండా చిన్న పెద్ద భేదం లేకుండా విక్రయాలు జరుగుతున్నాపట్టించుకునే నాథుడే లేడు. అటు ఫుడ్ సేఫ్టీ అధికారులు గానీ, ఇటు పోలీసులు కానీ ఈ విషయంలో స్పందించకపోవడమే గుట్కా అమ్మకాలకు కారణమని చెప్పవచ్చు.

**. . . ప్రాణాలు తోడేస్తున్న గుట్కా**

ప్రజల ప్రాణాలను హరిస్తుందని కారణంతో క్యాన్సర్ వస్తుందన్న పరిశోధనలు నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ సూచన మేరకు ప్రభుత్వం గుట్కాను నిషేదించింది. ఎందుకంటే చిన్న వయస్సులోనే పొగాకు ఉత్పత్తులను నమలడంతో ముఖ్యంగా నోటీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం వంద శాతం ఉంది. ఈ నేపథ్యంలోనే అతి తక్కువ ధరకు దొరికే గుట్కా ఒక వ్యక్తి ప్రాణాలను హరించడం మామూలు విషయం కాదని, గుట్కాను నిషేదించడం జరిగింది. ఈ నేపథ్యంలో గుట్కా దందా జరుగడం, దాన్ని కొన్న వ్యక్తులు తినడం అంటే ఇంకా ప్రజలకు గుట్కా ముప్పు పొంచి ఉన్నట్లే లెక్క. దానిని అడ్డుకట్ట వేయడంలో రక్షణ, నిఘా సంస్థలు విఫలం కావడంతో మున్ముందు దాని భారిన పడే వారి సంఖ్య ఎక్కువ కానుంది. గుట్కాకు బానిసలైన వారు అవి తినలేకపోతే తమ జీవన కార్యకలాపాలు నిలిచిపోతాయనే విధంగా మారిపోతాయనే విషయం అందిరికీ తెలిసిందే.

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ లో వివక్షత చూపడం తగదు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

**పార్లమెంట్లో బిఆర్ఎస్ ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే తెలంగాణకు నష్టం జరిగింది**



అక్షర విజేత నంగునూరు:-

నంగునూరు మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్లో జీరో బడ్జెట్ కేటాయించకపోవడం దారణమని తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని కించపరచడమే అని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ పేరును కూడా ఉచ్చరించకపోవడం దారణమము అని అన్నారు తెలంగాణ నుండి పార్లమెంట్లో కాంగ్రెస్,బిజెపి నుండి 16 మంది ఎంపీలు ఉన్న తెలంగాణ వాయిస్ వినిపించకపోవడం జాతీయ పార్టీలు చేస్తున్న మోసానికి నిదర్శనమని టిఆర్ఎస్ పార్టీ నుండి పార్లమెంట్లో ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆత్మగౌరవంనికి నష్టం వాటిలిందని రాబోయే రోజుల్లో తెలంగాణ ఈ విధంగా వివక్షత చూపిస్తే ప్రాంతీయ పార్టీలను తరిమికొట్టాల్సిన పరిస్థితి వస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ బిజెపిలో భూస్థాపితం అవుతాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీపీ జాప,శ్రీకాంత్ రెడ్డి, ఆల్ఫా రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, మాజీ రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏ.పీ.వి.పీగద్వాల్ జిల్లా శ్రీవిద్య, ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది



అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల సభ్యత్వం డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ దేశం లోనే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ %ూదీవూ% 1949 జులై 9 ఢిల్లీ యూనివర్సిటీలో ఐదు మంది విద్యార్థులతో ప్రొఫెసర్ తో ఏబీవీపీ ఏర్పాటు చేయడం జరిగింది అప్పటినుంచి ఇప్పటివరకు ఎన్నో పోరాటాలు చేస్తూ ఎన్నో త్యాగాలు కూడా చేస్తూ దేశంలో మొట్ట మొదటి స్థానం లో ఏబీవీపీ నిలిచిందని చెప్పారు విద్యార్థుల కోసం నిరంతరం పని చేస్తూ విద్యార్థుల సమస్యలు గురించి ఎప్పటికప్పుడు ఎండా కడుతూ ప్రభుత్వ హాస్టల్, పాఠశాల లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తావ్ సమస్య పరిష్కారానికి ఏబీవీపీ కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంఘటన కార్యదర్శి నావేందర్ ,నరేష్,వెంకటేష్,నరేష్,అరవింద్,మురళి, పవన్, నవీన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ నాయకుని జన్మదినోత్సవ వేడుకలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజి గోపి జన్మదిన వేడుకలను ఆర్. ఎన్. బి. ఫంక్షన్ హాలులో మోర్తాడ్ తో పాటు,మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజి గోపి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకుల, మిత్రుల ,శ్రేయోభిలాషుల మధ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజి గోపి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారీ కేకును కట్ చేసి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనంద ఉత్సవ మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా జన్మదిన వేడుకల సందర్భంగా సన్మానించి, అభినందనలు, శుభాకాంక్షలు, మండల, ఆయా గ్రామాల, కాంగ్రెస్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, మరిన్ని జన్మ దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని, మామూలే జన్మ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షల తో పాటు తెలియజేశారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి ఇంట్లో దంపతులు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్టినరోజు వేడుకలకు విచ్చేసిన వారికి ఆర్. ఎన్.బి ఫంక్షన్ హాల్ లో విందు భోజనం ఏర్పాటు చేశారు. జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై. శ్రీ, ఎలాల శ్రీనివాస్, మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు భూత్పురం బద్దం మహిపాల్, మారయ్య, కమ్మర్పల్లి వైస్ గంగారెడ్డి, శ్రీధర్, నాగభూషణం, మరియు మండల గ్రామ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం 25 జూలై 2024
హైదరాబాద్

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

# తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారు

## కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ కు జరిగిన అన్యాయంపై నిలదీసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు బుధవారం కోరుట్ల పట్టణంలోని స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని అన్నారు మూడవ విడత అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై స్పందిస్తూ తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారనిబీజేపీ కేంద్రం ప్రభుత్వం ఇంతలా అవమానిస్తున్నారు అని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విభజన హామీ లో భాగంగా ఐటిఐఆర్ ప్రాజెక్టుతో పాటు మరెన్నో ప్రాజెక్టులు పొందుపరిచిందని అన్నారు రాష్ట్రానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు ప్రధానమంత్రి సంబంధిత శాఖల అధికారులను పలుమార్లు కలిసి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని ప్రాజెక్టులు మంజూరుచేయాలి అని అభివృద్ధికి నిధులుఇవ్వాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు ప్రధానంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు మూసీ నది అభివృద్ధికి అలాగే రీజనల్ రింగ్ రోడ్ మెట్రో విస్తరణ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వరంగల్ ఎయిర్పోర్ట్ లతో పాటు రైతుల అభివృద్ధి కోసం గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వైద్యం ఆరోగ్యం విద్య ఉపాధి కల్పనలకోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన ఒక్క రూపాయి విదిలించ లేదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను చిన్న చూపు చూస్తే బిజెపి ముక్తతెలంగాణ అనే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి పార్లమెంటు సభ్యులు ఎన్నికయ్యారని అందులో ఇద్దరు కేంద్ర మంత్రి పదవులు కూడా అనుభవిస్తున్నారని వీరంతా ఏం చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తన మంత్రివర్గ సహచరులను కానీ పార్టీ శాసనసభ్యులను కానీ ప్రతిపక్ష



శాసనసభ్యులను కానీ కలిసేవారు కాదని నియంతలా పరిపాలించి రాష్ట్రాన్ని దివాలా తీయించాడని దేశంలో నరేంద్ర మోడీ కూడా ఇలాంటి నియంత పాలన్నే సాగిస్తున్నాడని రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కానీ బిజెపి పార్లమెంటు సభ్యులు గానీ ప్రధానమంత్రిని కలిసి మా రాష్ట్రానికి ఈ ప్రాజెక్టుల అవసరం మా తెలంగాణ ప్రజల బాగోగుల కోసం కేంద్ర ప్రభుత్వం విధిగా నిధులు కేటాయించాలిఅని కోరే సాహసం ఎవరికీ లేదని ప్రధానమంత్రి వీరికి సమయం కూడా ఇవ్వడం లేదని దీనికి ఉదాహరణ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని అన్నారు ఆ పార్టీ బిజెపిలో కనుక ప్రజాస్వామ్యమే ఉండి ఉంటే రాష్ట్రం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రధానమంత్రిని ఒప్పించి నిధులు తెచ్చేవారని అన్నారు బిజెపికి తగిన బుద్ధి చెబితేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఎలేటి మహిపాల్ రెడ్డి యువజన కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కాస సంజీవ్ తేలు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు

# వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్ అల్లే రాము లు కలిసి మొక్కలు నాటి వాటికి ట్రీ గార్డ్స్ అమర్చారు. పట్టణంలోని మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐలాపూర్ రోడ్ లోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ముందర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ బట్టు తిరుపతి, మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ మాట్లాడారు వన మహోత్సవం కార్యక్రమం అందరికీ సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే అద్భుతమైన కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించినట్లయితే మన కుటుంబంతో పాటు మన సమాజం, మన పట్టణం, జిల్లా, రాష్ట్రం, దేశం పచ్చదనంతో కాలుష్యాన్ని నియంత్రించి ఆక్సిజన్ లభించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తద్వారా ఒక ఒక బాధ్యత గల పౌరునిగా సమాజం చే గుర్తింపబడతామని వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అందరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్



ప్రధాన కార్యదర్శి అల్లే రాము, మన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కట్కం గణేష్, గుడిసె కోటేష్, తీగల శోభన్ రావు, కోడూరి ప్రేమ్ కుమార్, ప్రవీణ్, దయా మదన్, మంచి కట్ల విజయ్ పట్టణ ప్రణాళిక అధికారి ప్రవీణ్, సహాయ అధికారిని రమ్య, మాజీ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజయ్య, మన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

## కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు వెంటనే రాజీనామా చేయాలి ఎస్సీసెల్ మండలఅధ్యక్షులు రవి

అక్షర విజేత ములకలపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి మాట్లాడుతూ,కేంద్రంలోమోడీ అధికారంలోకివచ్చినప్పటి నుంచీతెలంగాణకుబడ్జెట్లో అన్యాయమే జరుగుతుందని. సమైక్య రాష్ట్రంలో అభివృద్ధిలోఅన్యాయం, వివక్షలను సహించలేకనే తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకుని.. ప్రత్యేకతెలంగాణ రాష్ట్రంఏర్పడిందని మోడీఅధికారంలోకి వచ్చిన పదేళ్లకాలంలోఅదేవివక్ష కొనసాగిస్తున్నారని.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మధుయాష్కి గౌడ్ స్పందిస్తూ.. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయాలపై తెలంగాణ సమాజం పోరాడిందని.. తెలంగాణ ఏర్పడిన తర్వాత దురదృష్టవశాత్తు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తెలంగాణకు నీళ్లు, నిధులు ప్రాజెక్టుల కేటాయింపులలో తీరని అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి సహాయం చేసి ఆదుకోవాల్సిన కేంద్రం. తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారని విమర్శించారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను



గెలిపిస్తే, ప్రజలకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ గుండు సున్నేనా,అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చి, మిగతా రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సమంజసం కాదన్నారు.మరీ ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల బడ్జెట్లో తీవ్ర వివక్ష కనిపించిందన్నారు. దేశమంటే కొన్ని రాష్ట్రాల అభివృద్ధి మాత్రమే కాదని, అన్ని రాష్ట్రాలు అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని మర్చిపోవద్దని సూచించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేకంగా రూపాయి కూడా కేటాయించకపోవడం విడ్డూరమన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు ఏమొహంపెట్టుకొని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెలంగాణ పట్ల మోడీ ప్రభుత్వ వివక్ష ఎంత ఉందో ప్రజలు ఈ సందర్భంగా గమనించాలని సూచించారు. బిజెపి ఎంపీలను ప్రజలు నిలదీయాలని సూచించారు. తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా, కొత్త రైల్వే లైన్లు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఐ టి ఐ ఆర్ ప్రాజెక్టు ల ఊసే లేదన్నారు.తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అంటే.. స్వశక్తితోనేనని పేర్కొన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ, ఇతర సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తూ, అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్న తెలంగాణను చూసి మోడీ ప్రభుత్వానికి కంటగింపుగా మారిందని విమర్శించారు.

# అల్లిపూడి కేజీబీవీ స్కూల్లో యూనిఫారం, బ్యాగ్ లు పంపిణీ.....




అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి కేజీబీవీ స్కూల్లో మరియు కోటనందూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫారం బ్యాగులు బుధవారం పంపిణీ చేశారు. తుని నియోజవర్గం శాసన సభ్యురాలు యనమల దివ్య ఆదేశాల మేరకు కోటనందూరు టిడిపి మండల ప్రెసిడెంట్ గాడి రాజబాబు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫారం, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాస్కరరావు, రుత్తల శ్రీను, కేజీబీవీ ఎస్ ఓ రాజేశ్వరి., ప్రధాన ఉపాధ్యాయులు మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు చిన్నారులకు ఫిజియోథెరపీ....



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో నాన్ భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం బుధవారం జరిగినది. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరరావు ప్రత్యేక అవసరాలు చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు చిన్నారుల చేత చేయించారు. ఇంటి వద్ద చేయు వ్యాయామాలు పౌష్టికాహారాలుపై తల్లిదండ్రులను ఆరా తీశారు. మండలంలో మిగిలినవారు ఫిజియోథెరపీ కార్యక్రమాలను సద్వియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పిలు నాగ గోవిందు, నారాయణరావు, ఆయా, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

## ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

అక్షర విజేత రాజేంద్రనగర్




మణికొండలో మాజీ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు పార్టీ మారినంత మాత్రాన పార్టీకి నష్టం లేదన్నారు. రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు ఇలాగే సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలకు గులాబీ బాస్ ఎల్లవేళలా అండగా ఉంటారని భరోసా కల్పించారు.ఈ కార్య క్రమంలో సీతారాం ధూళిపాళ,డాక్టర్ కర్నాటి శ్రీనివాస్, మణికొండ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, కౌన్సిలర్లు వసంత్ రావ్ చౌహాన్,ఆలస్యం నవీన్ కుమార్,మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి,సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య,డీ.నర్సింగ్ రావు,అందె లక్ష్మణ్ రావు,ఉపేంద్రానాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్,బత్తిని కీర్తిలతా గౌడ్, విజయలక్ష్మి,శ్రీకాంత్, షేక్ ఆరిఫ్,రామ సుబ్బారెడ్డి,సురేఖ, యువ నాయకులు మహేష్,బాబు,దిలీప్, కిరణ్,భాను,బాలాజీ, తిరుపతి,ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు..



# టాస్క్ శిక్షణ తో విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాల అభివృద్ధి

## కిట్స్ లో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ శిక్షణా తరగతులు ప్రారంభం



అక్షరవిజేత కోదాడ
టాస్క్ శిక్షణ తో విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాల అభివృద్ధి జరుగుతుందని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వాయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు లు అన్నారు.బుధవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ శిక్షణా తరగతులు ప్రారంభించి మాట్లాడారు.ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఈ సామర్థ్యాలు ఎంతో కీలకం అన్నారు.ఉన్నత సంస్థ ల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుందన్నారు.కలశాల డైరెక్టర్ సిహెచ్ డానాగార్జున రావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు కళాశాల యాజమాన్యం విద్యార్థులకు కల్పిస్తున్న టాస్క్ శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.టాస్క్ ట్రైనర్ సతీష్ ఫ్రెంట్ అండ్ డెవలప్మెంట్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. సిహెచ్ నాగార్జున్ రావు అలాగే ఏఓ కృష్ణారావు ,హెచ్ ఓడీ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# లోకయుక్త అధికారులు వివాదంలో ఉన్న స్థల పరిశీలన...



అక్షరవిజేత కోదాడ
కోదాడ పట్టణంలోని ఉత్తమ పద్మావతి రెడ్డి నగర్ లోని వివాదంలో ఉన్న స్థలాన్ని లోకాయుక్త అధికారులు బుధవారం పరిశీలించారు.పట్టణానికి చెందిన వేమూరి శ్రీనివాసరావు 2022 సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీంతో వివాదంలో ఉన్న పట్టణంలోని ఉత్తమ పద్మవతి నగర్ లో గల 925 ,926 సర్వే నెంబర్లు గల స్థలాన్ని లోకాయుక్త స్పెషల్ అధికారి డైరెక్టర్ వెంకట్రావు, విద్యాసాగర్ ఇన్స్పెక్టర్లు పరిశీలించారు. 925 ,926 సర్వే నెంబర్లు గల ఎకరం స్థలంను అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి. లే అవుట్ తీయకుండా ఎకరం భూమిని కబ్జా చేశాడని. దానిలో మాకు రావాల్సిన 26 కుంటల భూమి ఉన్నదని అంతేకాకుండా వెంచర్లో ప్లాట్లు అనేకమందికి అమ్మడం కూడా జరిగిందని అధికారులు రైతులకు న్యాయం చేయకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసే నాయకులకు వత్తాసు పలుకుతున్నారని వేమూరి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంచర్ యజమానులు బుడిగం నరేష్ మాట్లాడుతూ మేము స్థలాన్ని కొన్నామని 2018 లోనే వేమూరి శ్రీనివాసరావు, వేమూరు రమేష్ తండ్రి సత్యమయ్య వద్ద నుంచి 52 కుంటలు కొనుగోలు చేయడం జరిగింది. అందులోని 26 కుంటలు రిజిస్ట్రీ చేశారు ఇంకా 26 కుంటలు రిజిస్టర్ చేయాల్సి ఉండంగా అది చెయ్యకపోగా చేసిన 26 కుంటల భూమిని ని అక్రమంగా పౌతీ చేసుకున్నారు ఏమిటి ఇలాగా చేసుకున్నారు. అనగా దుర్భాషలు మాట్లాడుతూ బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తూ ఉన్నారని వాపోయారు . వారి వెంట ఆర్డిఓ సూర్యనారాయణ,

# గంగాలమ్మ అమ్మవారి ఉత్సవం సందర్భంగా పలు పూజలు

అక్షర విజేత, గోపాలపురం
దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో గ్రామదేవత గంగాలమ్మ ఉత్సవాన్ని గ్రామస్తులు బుధవారం ప్రారంభించారు
అమ్మవారికి ఇష్టమైన ఆషాఢ మాసంలో ప్రతీ యేటా ఉత్సవాన్ని నిర్వహిస్తారు
పాడి పంటలతో ఆయుర్ ఆరోగ్యాలతో గ్రామం శోభిల్లాలని అనాదిగా గ్రామస్తులు ఉత్సవాన్ని నిర్వహిస్తారు
ముందుగా గణపతి పూజ చేసి పాలూ పొంగలి కార్యక్రమాన్ని నిర్వహించి లలితా సహస్రనామాలతో గీతా పారాయణం గావించి కార్యక్రమాన్ని నిర్వహించారు
అమ్మవారి పుట్టింటి వారైన సింహాద్రి అత్తింటి వారు వుండవల్లి కుటుంబీకుల సమక్షంలో కార్యక్రమ నిర్వహణ జరుగుతుంది
జూలై 31 తేదీన వూరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు

# ఇది ప్రజా బడ్జెట్ కాదు. రాజకీయ బడ్జెట్

## బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు




అక్షర విజేత భద్రాచలం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి, భద్రాచలం ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం విధానాలను ఖండిస్తూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని. తెలంగాణతోపాటు భద్రాచలం ప్రాంతానికి కూడా తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.ఇది ప్రజా బడ్జెట్ కాదని, రాజకీయ బడ్జెట్ గా ఉందని విమర్శించారు. ఈ బడ్జెట్ దేశం మొత్తం కాకుండా బిజెపి ప్రభుత్వాన్ని కాపాడే నితీష్ కుమార్, చంద్రబాబు బడ్జెట్ గా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం అమలు వంశంలో తెలంగాణ మాట కూడా ఎత్తకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించటం దారుణమని అన్నారు. రైల్వే కారిడార్, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇతర అంశాలపై కేంద్ర బడ్జెట్లో మాట్లాడకపోవడం తెలంగాణ పట్ల బీజేపీకి ఉన్న తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యక్తమైందని విమర్శించారు. నిత్యం రాముని జపం చేసే బిజెపి కేంద్ర బడ్జెట్లో దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే లైన్ నిర్మాణం, ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపాలనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను కేంద్ర బిజెపి విస్మరించిందని. ఈ ప్రాంతం పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ నుండి ఎన్నికైన కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు సాధించడంలో విఫలం చెందారని తెలంగాణ ప్రజలకు వారు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. విద్యా ,వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలకు సరియైన కేటాయింపులు చేయకుండా కేవలం కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగించేలా ఈ బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ , పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు వై వెంకట రామారావు నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, ఎన్ నాగరాజు, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్ , గుడిపల్లి లక్ష్మణ్,బూర్గంపాడు పార్టీ మండల కార్యదర్శి భత్తుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బి జె ఎల్ పి దాసు, అజయ్ కుమార్, డి .రామకృష్ణ, కనక శ్రీ, రాధా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సువర్ణరాజు




అక్షర విజేత, గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం, యర్నగూడెంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ప్రారంభించారుజనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తుకు దేశ భవితకు జనసేన పార్టీ స్థాపించి దశాబ్ద కాలంగా ఎన్నో సేవా కార్యక్రమాలు పోరాటాలు చేస్తూ ఎనలేని కృషి చేస్తున్నారని అందులో భాగంగా జనసేన పార్టీ కార్యకర్తలకు ఏవిధమైన ప్రమాదం జరిగినా అండగా ఉండేందుకు వారిని ఆదుకోవాలనే మహోన్నత లక్షంతో పార్టీ సభ్యత్వం కలిగిన వారికి భరోసాగా ఇన్సూరెన్స్ కల్పించారని తెలుపుతూ కూటమితో సమన్వయంగా జనసేన కార్యకర్తలు ముందుకు సాగుతూ పార్టీ మహోన్నత ఆశయాలను జనసైనికులు వీరమహిళలు ముందుకు తీసుకువెళ్లాలని సువర్ణ రాజు సూచించారుకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కాట్నం గణేష్, పుట్టా సాయి, బళ్ళ రాము, వర్ధినీడి నరేంద్ర, నూకల కరుణాకర్, పుట్టా స్వామి, చౌటుపల్లి స్వామి, పోతుల భరత్, కాట్నం సురేష్ కుమార్, రామకోటి సూరి బాబు, తదితరులు పాల్గొన్నారు

# స్మిత సబర్వాల్ కార్యాలయం ముట్టడి



అక్షరవిజేత,మోమిన్ పేట్ :
వికలాంగుల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వాక్యాలు చేసిన స్మిత సబర్వాల్ ఐఏఎస్ గారు దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు నడిమి దొడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు తన రాజ్యాంగ వ్యతిరేక వాక్యాలను తక్షణమే ట్విట్టర్ నుండి తొలగించాలని చెల్లించారు శారీరక వైకల్యం కంటే మానసిక వైకల్యం ఈ సమాజానికి చాలా ప్రమాదకరం అని నడిమి దొడ్డి శ్రీనివాస్ అన్నారు రాజ్యాంగ వ్యతిరేక వాక్యాలు చేసిన స్మిత సబర్వాల్ తక్షణమే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే ఈనెల 29న జై భీమ్ యూత్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులు యువకులతో కలిసి పెద్ద ఎత్తున స్మిత సబర్వాల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# క్రమశిక్షణ తో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది..

## కాంగ్రెస్ యువనేత రాకేష్ షెట్కార్..



అక్షర విజేత, నారాయణఖేడ్
విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది వేస్తుందని జహీరాబాద్ ఎంపీ తనయుడు రాకేష్ షెట్కార్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని సంస్కార్ విద్యాలయంలో రెండు సంవత్సరాల క్రితం ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన గో0డ్ల పాండు తండ్రి కృష్ణ అనే విద్యార్థికి ఆర్థిక సాయం గా స్కూల్ ఫీజు తో పాటు విద్యను అభ్యసించడానికి కావలసిన పుస్తకాలను అందించాడు. పాండు కుటుంబానికి భవిష్యత్తులో నైతికంగా ఆర్థికంగా ఆదుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, జైపాల్ గౌడ్, మహేష్ గౌడ్ పాఠశాల కరస్పాండెంట్ సీతారామరావు దేశ్పాండే లు పాల్గొన్నారు..

# జిల్లా అధ్యక్షుడికి జర్నలిస్టుల ఆధ్వర్యంలో సన్మానం



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ
మహబూబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పంతం సురేందర్ ని తొర్రూరు లోని విశ్రాంతి భవనంలో తొర్రూర్ జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో పంతం సురేందర్ నీ బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పంతం సురేందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్ లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వారి పిల్లలకు విద్య ఈ పథకాల పైన ప్రభుత్వంతో చర్చించి వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు పస్తం సాంబ,గాదె కృష్ణ, బషీర్,దిలీప్,ఉమేష్, మనోర స్వామి,ఎన్. శ్రీనివాస్, శివ,డి.యాకయ్య నవీన్,వెంకటేశ్వర్లు, మంగళపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం 25 జూలై 2024
హైదరాబాద్

## డిగ్రీ ఫలితాలలో త్రివేణి డిగ్రీ కళాశాల హవా!

### త్రివేణి విద్యా సంస్థ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి



అక్షరవిజేత కోదాడ
మహాత్మా గాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో కోదాడ త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన ఆర్ .భాగ్యలక్ష్మి రెండవ సెమిస్టర్ లో 10/10 జిపిఏ గ్రేడ్ , నాలుగో సెమిస్టర్ లో ఎం.డి దానిష్ ఉజ్మా 9.88, ఆరో సెమిస్టర్ లో దొంగరి స్వస్తిత 9.52, కొండా ప్రసన్న 9.48 జిపిఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి డిగ్రీ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత జుక్కల్
కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫే దార్ రాజు నివాసంలో బుధవారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాధువుల సత్యనారాయణ, గునుకుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, టిఆర్ఎస్ నాయకులు దాఫెదర్ విజయ్ కుమార్ ,సంగమేశ్వర్ గౌడ్, మాలిష్ రాజు, రామా గౌడ్, బొర్రా నరేష్, సాయిలు తదితరులున్నారు

## శంకరపట్నం నూతన ఎంపీడీవోగా కృష్ణ ప్రసాద్



అక్షర విజేత, మానకొండూరు నియోజకవర్గం: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం నూతన ఎంపీడీవో గా గోల్కొండ కృష్ణ ప్రసాద్ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న నూతన ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా భషిరుద్దీన్, కార్య నిర్వహణ అధికారి శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్యం వెదజల్లుతూ పంటలను నాశనం చేస్తున్న ఎవరెస్ట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## ప్రజా సంఘాల పర్యటన.

అక్షర విజేత జూలై 24
సంగారెడ్డి :సదాశివపేట మండల పరిధిలోని ఆరూర్ గ్రామ పరిధిలోగల ఎవరెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వెదజల్లే కాలుష్య జలాల వల్ల పెద్ద గోపులారం, ఆరుర్, కోనాపూర్, నాగులపల్లి, ఆత్మకూర్ కాలువల గుండా మంజీరా లో కాలుష్య జలాలు కలుస్తున్నందున ప్రజలకు, జంతువులకు నీటిలో ఉండే చేపలకు ప్రమాదకరంగా ఉందని నేడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద గోపులారం గ్రామంలో రైతులతో మాట్లాడి కాలుష్య జలాల ప్రమాదంపై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు, మాట్లాడుతూ...పెద్ద గోపులారం గ్రామం సంబంధించిన లక్ష్మీనారాయణ చెరువు ఎవరెస్టు కంపెనీ కింది భాగాన ఉందని,చెరువు కట్ట ధ్వంసం కావడంతో విష జ్వాలాలు వర్షాలు కురిసే సమయంలో కంపనీ వెనక భాగము నుండి చెరువులోకి వదలడంతో చెరువు నుండి కింది గ్రామాలకు ప్రవహిస్తుందని పరిశ్రమ యాజమాన్యంపై ప్రభుత్వం, పిసిబి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం పెద్ద ఎత్తున వర్షాలు కురవడంతో కెమికల్ జలాలు వదిలినప్పుడు ఆత్మకూర్ పెద్దవాగులో చేపలు కూడా చనిపోయినటువంటి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద గోపులారం గ్రామంలో తాగడానికి ఉపయోగించే బోర్లు కూడా ఈ నీటి వల్ల కలుషితం అవడంతో గ్రామస్తులు మినరల్ వాటర్ కొనుక్కోవలసినటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అనేక సందర్భాలలో రైతులు గ్రామ ప్రజలు అధికారులకు విన్నవించిన అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప మా సమస్య పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు అని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు ప్రత్యక్షంగా ఎవరెస్ట్ పరిశ్రమ వెదజల్లే కాలుష్య జలాలను పర్యటించడం జరిగిందని వెంటనే సంబంధిత అధికారులు పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకొని పరిశ్రమ కింద ఉన్నటువంటి రైతాంగాన్ని ప్రజల్ని కాపాడాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా





ఉపాధ్యక్షులు టి.యెషోబు ,జిల్లా సహాయ కార్యదర్శి డి.కుమార్, రైతు సంఘం మండల నాయకులు అశోక్, జంగిలి బాల్రాజ్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు మహేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానకోండూర్ లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం...

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయండి...

### సాయిని మల్లేశం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు

అక్షరవిజేత (కరీంనగర్ జిల్లా), మానకొండూరు నియోజకవర్గం: బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బిజెపి జెండా ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో నెలకొన్న సమస్యలపై మండల రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ... దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తుందని అన్నారు. బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని, మీ గెలుపు కోసం మేమందరం మీ వెంటనే ఉంటామని అన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి మరియు రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను గారడీ చేస్తూ.. పాలన కొనసాగిస్తుందని రైతులకు అన్ కండీషనల్ గా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు వివిధ షరతులు పెట్టడం సరైంది కాదని అన్నారు. బడ్జెట్ రూపకల్పనలో మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా రూపొందించిందని కొనియాడారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబటి తిరుపతి రాజు, మియాపురం లక్ష్మణచారి, అప్పని తిరుపతి, పూదరి రమణ, మండల నాయకులు సోన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, జిల్లాల రాజమౌళి, ముత్తునూరి కొమురయ్య, పాకాల పురుషోత్తం రెడ్డి, ఎదూలపురం అశ్విన్ తేజ, నందగిరి బలరాం, భాషాబోయిన ప్రదీప్ యాదవ్, అడప రవి, మార్కొండ రమేష్ పటేల్, ఆరెల్లి శ్రీహరి, సార్ల అనిల్, కెల్లెడ కొమురయ్య, గాడిచర్ల భూమయ్య, మాచర్ల





కోటేశ్వర్, తాడూరి కిరణ్ రెడ్డి, దొంగల శ్రీధర్, ఆరేపల్లి సునంద్, మచ్చ రవీందర్, కోంద్ర శంకర్, కోట శ్రావణ్ రెడ్డి, ఋషి, అనుపురం శ్రీనివాస్, కోల వీరేశం, సింగిరెడ్డి రమణారెడ్డి, కోల శ్రీనివాస్, వైద వైదిక రావు, తీగల సంపత్ గౌడ్, మంద శ్రీనివాస్, బండి మహేష్, తంగళ్ళపల్లి సంపత్, నరేందర్, మడ్డి రాకేష్, తాళ్లపల్లి విజయ్, కాల్వ సాయికుమార్, రేణిగుంట సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ స్పెషల్ పాఠశాలలో విద్యా విధానంపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం

అక్షర విజేత, గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ఎం. పి. పి. ఎస్ (స్పెషల్) పాఠశాల నందు బుధవారం శిక్షా సప్తాహ్ 3వ రోజు కార్యక్రమం లో భాగంగా క్రీడా దినోత్సవం నిర్వహించి, తల్లి తండ్రులను భాగస్వాములు చేయుట జరిగినది.అనంతరం తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్. ఈ.పి 2020 జాతీయ విద్యా విధానం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖాధకారి -2 కె. ఆర్. ఎస్.వి.వి. అప్పారావు హెచ్. ఎం. ఆర్.రామకృష్ణ, పి. శ్రీనివాస్, ఎం. నిరంజన్ కుమార్, కె. వెంకటరావు , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 13వ వర్ధంతి





**-తాత ఆశయాలను కొనసాగిస్తా..**
**-వర్ధంతి సందర్భంగా బాలికల ప్రభుత్వ పాఠశాలకు వాటర్ పూరిఫయిర్ అందజేత**
**-నిరుపేద కుటుంబానికి చెందిన పేద విద్యార్థినిని ఎంబిబిఎస్ చదివిస్తున్న ప్రణవ్**

అక్షర విజేత, (కరీంనగర్ జిల్లా), హుజురాబాద్ నియోజకవర్గం: రాజకీయ దురంధరుడు, స్నేహశీలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు ఆశలను కొనసాగించడమే తన లక్ష్యమని, వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానలు పొంది వారికి సేవ చేస్తాననీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, మానకొండూర్ మాజీ శాసన సభ్యులు ఆరపల్లి మోహన్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారు ఇది అడిగిన వారికి లేదనకుండా సహాయం చేయడమే కాకుండా, పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని ఆనాటి ప్రధానమంత్రి పి.వీ. నరసింహారావు కు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేశారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ.. ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ బాలిక పాఠశాలకు ఉచితంగా వాటర్ ప్యూరిఫైర్ అందించారు. తన స్వగ్రామమైన సింగపూర్ కు చెందిన నిరుపేద అమ్మాయి వేల్పుకొండ సంజీవని గత సంవత్సరం ఎంబిబిఎస్ లో మంచి ఉత్తీర్ణత సాధించగా సిద్ధిపేట గవర్నమెంట్ కాలేజీలో సీటు రాగ తాత పేరు మీద విద్యకు అవసరం అయ్యే అన్ని ఖర్చులను ప్రణవ్ భరిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ దవాఖానలోనీ రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. విద్య,వైద్యం, పేదలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వోడితల రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించిన పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల



అక్షర విజేత, గోపాలపురం తాడేపల్లిగూడెం నియోజకవర్గం నందమురు గ్రామములో నీటమునిగిన పంటపొలాలను పరిశీలించి రైతులనుపరామర్శించి వారి బాధలు,సమస్యలను అడిగి తెలుసుకున్న. ఏపీపిసిసి అధ్యక్షురాలు షర్మిల రైతులు చాలా లోతు పక్కన వాగు వేగంగా పారుతుంది ప్రమాదమని చెప్పిన అన్న రైతన్నలు బాగుంటేనే వ్యవస్థ బాగుంటుంది అని మనిషిలోతున్న పొలాల్లోకి షర్మిల స్వయంగా దిగి రైతుల ఆవేదనను అర్థం చేసుకుని వారికి అండగా ప్రభుత్వం తగినంత మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ కార్యదర్శిజేష్ఠ సతీష్ బాబు తదితర గోపాలపురం నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**ఆక్సిడెంట్ పోర్న్ ఏరియా / బ్లాక్ స్పాట్ లను గుర్తించి, సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలిలి**

**రోడ్డు ప్రమాదాలకు రోడ్డు నిర్మాణంలో లోపాలున్నట్లైతే ఆర్%ఢ%బి, పంచాయతీరాజ్ అధికారులతో చర్చించాలిలి**

**సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: జిల్లా పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ నందు ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏటా పేరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. యస్.హెచ్.ఒ.లు తమ తమ ఏరియాలలో తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ పోర్న్ ఏరియా/ బ్లాక్ స్పాట్ గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్లకు కలిసే అప్రోచ్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించాలని, రోడ్డు కనిపించకుండా పెరిగిన పొదలను తొలిగించే విధింగా చూడాలని అన్నారు. గ్రామాలలో నుండి వచ్చే వాహనాలు నేరుగా హైవే రోడ్డు ఎక్కకుండా బెల్ రోడ్లను ఏర్పాటు చేయాలని, అవసరాన్ని బట్టి బారికెట్స్ ఏర్పాటు చేయాలని సుచించారు. తరచూ వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించడం ద్వారా కొంతవరకు రోడ్డు ఆక్సిడెంట్స్ ను నివారించవచ్చు అన్నారు. అవసరం ఉన్న దగ్గర స్పీడ్ బ్రేకర్స్ /రాంబుల్ స్ట్రిప్స్ వేహించాలని, ప్రధాన కూడళ్లలో హైల్మాస్ లైట్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు రోడ్డు నిర్మాణంలో లోపాలున్నట్లైతే ఆర్%ఢ%బి, పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, యస్.బి ఇన్స్పెక్టర్ శివలింగం, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఐ.టి. సెల్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానిది తెలంగాణ రాష్ట్రంపై ఇదేం దమననీతి..?



**-తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారు..?**
**-బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి**
**-ఏపీ, బీహార్ కు నిధుల వరద..**
**-తెలంగాణా ముఖాన బురదనా..**
**-కేంద్రం ధమన నీతి సరైంది కాదు..**
**-తెలంగాణ హామీలు నీటి మూటలేనా?**
**-కరీంనగర్ కు ఒక్క ప్రాజెక్టు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్**
**-ఏపీ, బీహార్ తప్ప మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడటం బాధాకరం..**
**-తెలంగాణ ఏం తప్పు చేసింది.. బిజెపి ఎంపీలు చెప్పాలి..?**
**-కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

అక్షర విజేత ప్రతినిధి (కరీంనగర్ జిల్లా), మానకొండూరు నియోజకవర్గం: కేంద్ర ప్రభుత్వం ఏపీ బీహార్ కు వరదలాగా నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి బురద చూపారని కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రానికి ఒకరకంగా ఇంకో రాష్ట్రానికి ఒక రకంగా ధమన నీతికి పాల్పడడం సరైంది కాదని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలకు సమాన రీతిలో బడ్జెట్లో కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కేటాయింపులపై కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ స్పందించారు. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ దక్కింది శూన్యం అన్నారు. ఏ ఒక్క ప్రాజెక్టుకు కేటాయింపులు జరపకపోవడం దారుణమని పేర్కొన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీ లను గెలిపించినా ఒక్క ప్రాజెక్టుకు కేటాయింపులు జరపలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏం పాపం చేశారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది సరైన విధానం కాదని ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. బడ్జెట్లో తెలంగాణా ఊసే లేదు అసలు మొత్తం బడ్జెట్ లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యజన చట్టంలో హామీలను అమలుపర్చలేదన్నారు. తెలంగాణా హామీలెక్కడ అంటూ అయన ధ్వజమెత్తారు. అసలు వాటి ప్రస్తావనే రాకపోవడం దారుణమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ములుగు యూనివర్సిటీకి అదనపునిధుల ప్రస్తావన లేదని, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. కరీంనగర్ రైల్వే లైన్ కు సంబంధించి ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరగకపోవడం శోచనీయం. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ విషయంలో పట్టింపు లేని తనంతో వ్యవహరించినట్లు స్పష్టం అవుతున్నదని ధ్వజమెత్తారు. ఏపీకి నిధుల వరద కురిపించి తెలంగాణా ముఖాన బురద కొట్టారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ, బీహార్ తప్ప మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడటం బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి మిత్రపక్షాలను సంతృప్తి పరిచేందుకే ఆ రాష్ట్రాలకు అధికంగా నిధులు కేటాయించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి దగ్గర్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ ఆనే పదం ప్రస్తావించలేదన్నారు. ఇది తెలంగాణ ప్రజలను అవమానకరించినట్లే అవుతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి బాధ లేదు, సంతోషమే అన్నారు. కానీ తెలంగాణకు నిధులు కేటాయించకపోవడమే బాధాకరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు, బీహార్ కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం అని, కేంద్రం ధమననీతి కాంగ్రెస్ పార్టీ ఎండగడుతుందని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో ప్రధానమంత్రి కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పించిన, అడిగిన వాటిని కూడా పట్టించుకోకపోవడం వారి అసమర్ధ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణలో 8 స్థానాలను బీజేపీ జాతీయ పార్టీని గెలిపిస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బిజెపి ప్రభుత్వం తెలంగాణకు గుండు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు. ఇది ఎంతో దూరంలో లేదు రాబోయే రోజుల్లో ఇది సాధ్యమవుతుందని ధ్వజమెత్తారు. తెలంగాణకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరిపినందుకు బాధ్యత వహిస్తూ తెలంగాణ బిజెపి ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులుగా గుండాల అంజయ్య ఎన్నిక



అక్షరవిజేత, దేవరకొండ
భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య దేవరకొండ బిజెవైఎం మున్సిషల్ అధ్యక్షులుగా దేవరకొండ బీజేవైఎం మున్సిపల్ గుండాల అంజయ్య నియమిస్తు ఉత్తర్వులు జారిచేయడం జరిగింది. గుండాల అంజయ్య నా ఎన్నికకు సంకరించిన జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ కు రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్, రెడ్డి శంకర్,జిల్లా భాస్కర్, గంప ఫణి, గంజి హరికుమార్,శేఖర్ రెడ్డి, బిక్షపతి జాదవ్,గుండాల అంజి, బెలిదే మాధవి, అప్పం అజయ్, గడ్డం శివ, చిత్రం ఉదయ్,కర్తాల బాలు తదితరులు పాల్గొన్నారు